



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి**
- మంత్రి లోకేష్ ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు

3

**మీ బోధనా విధానాలు భేష్**
- ప్రభుత్వ టీచర్‌కు మంత్రి లోకేష్ అభినందనలు

3

# లక్ష్యం.. 17 లక్షలు



- మూడేళ్లలో ఇళ్ళ నిర్మాణాలు పూర్తికావాలి
- మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు
- వచ్చే ఉగాదికి 5 లక్షల లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు
- ఇళ్ల లబ్ధిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి
- ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులపై కేంద్రంతో సంప్రదించండి
- టిడ్కో, గృహనిర్మాణ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

2



## సంజీవని.. దేశానికే దిక్సూచి!

- కుప్పం పైలెట్ ప్రాజెక్టు.. గేమ్‌ఛేంజర్ కానుంది
- దీన్ని రాష్ట్రానికీ విస్తరించే ప్రణాళికలు సిద్ధం చేయండి
- ఏప్రిల్ 1నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీపై కార్యాచరణ
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలతో ప్రజలకే లాభం
- వైద్య కళాశాలలు పూర్తయితే గ్రామీణ ప్రాంతాలకూ ఆధునిక వైద్యం
- వైద్యారోగ్యశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం


3

## ఆక్వా పురోభివృద్ధే లక్ష్యం

3

ప్రపంచ మత్స్యకార దినోత్సవాన సీఎం చంద్రబాబు హామీ

## ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు



175 నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేయాలి
ఫార్మర్ యాప్‌తో రైతుకు చేరువగా సాంకేతికత
రైతన్నా- మీకోసం కార్యక్రమంలో నేనూ పాల్గొంటా
సాగుదారు, వినియోగదారుకి లాభం కలిగేలా చర్యలు
వ్యవసాయశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

2

## సీఎస్‌ల ఎంపికలో చంద్రబాబు సమన్యాయం

- విజయానంద్ సర్వీసు మూడు నెలలు పొడిగింపు
- తదుపరి సీఎస్‌గా సాయిప్రసాద్‌కూ ఏడాది ఛాన్స్
- ప్రభుత్వ వర్గాలలో సాగుతున్న ఆసక్తికర చర్చ

8



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల

## చెల్లింపునకు చర్యలు

- సాధ్యమైనంత త్వరగా వర్సిటీల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు
- విద్యాసంస్థల్లో రాజకీయ ప్రసంగాలు, జెండాలను అనుమతించం
- విద్యార్థి, యువజన సంఘాల నేతలతో మంత్రి నారా లోకేష్

5

## బోధనేతర బాధ్యతలుండవు



4

- ఉపాధ్యాయులకు హామీనిచ్చిన విద్యా మంత్రి
- లెర్నింగ్ అవుట్‌కమ్స్‌పై దృష్టిపెట్టాలని సూచన
- ఉపాధ్యాయ సంఘ నేతలతో మంత్రి లోకేష్ భేటీ

## ఇకనుంచి 'కలలకు రెక్కలు'!

- వచ్చే విద్యాసంవత్సరం నుంచే పథకం అమలు
- కళాశాలల్లో ఆత్మహత్యల నివారణకు కమిటీలు
- 26న పాఠశాల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహణ
- అనుమతిలేని ప్రైవేటు జూనియర్ కళాశాలలపై చర్యలు
- విద్యాశాఖ, స్కిల్ డెవలప్‌మెంట్‌పై సమీక్షలో మంత్రి లోకేష్

4

## కరువు రహిత రాష్ట్రమే సీఎం చంద్రబాబు లక్ష్యం



- కృష్ణా జలాలు తెచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారు
- పరిశ్రమల రాకతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి
- మహిళలతో ముఖాముఖిలో నారా భువనేశ్వరి
- 3వ రోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భువనమ్మ

6

## జగన్‌ది ఉన్మాద మనస్తత్వం

- 2029 రప్పా రప్పా కాదు.. లాలూ, శశికళ, గాలి జనార్దన్ రెడ్డికి పట్టిన గతే పడుతుంది
- కోర్టుకు వెళుతూ వీధుల్లో వీరంగం ఎందుకు
- మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు

10

## అవినీతి మచ్చలేని విజనరీ లీడర్

8



శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

12

## దేవత దిగివస్తే ఆనందం.. ఆశ్చర్యం!



- మహిళా కార్యకర్త ఇంటికి వెళ్లి సర్‌ప్రైజ్ చేసిన నారా భువనేశ్వరి
- కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించి అల్పాహారం తీసుకున్న వైనం

7

చైతన్యరథం

# లక్ష్యం.. 17 లక్షలు

- మూడేళ్లలో ఇళ్ల నిర్మాణాలు పూర్తికావాలి
- మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు
- వచ్చే ఉగాదికి 5 లక్షల లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు
- ఇళ్ల లబ్ధిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి
- ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులపై కేంద్రంతో సంప్రదించండి
- టిడ్కో, గృహనిర్మాణ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లను పూర్తిచేసి... సామూహిక గృహప్రవేశాలు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... రానున్న మూడేళ్లలోనూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. రానున్న మూడేళ్లలో 17 లక్షలకుపైగా ఇళ్లను నిర్మించేలా కార్యాచరణ చేపట్టాలని టిడ్కో, గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ప్రతి మూడు నెలలకోసారి లక్ష్యానికి అనుగుణంగా సామూహిక గృహప్రవేశాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈమేరకు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టిడ్కో, గృహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. సమీక్షలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."హసింగ్ ఫర్ ఆల్ అంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఈ హామీని నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించాం. ఇది ఇక్కడితో ఆగకూడదు. మరింత వేగంగా వెళ్లాలి. ఇప్పటినుంచే లక్ష్యాలు పెట్టుకుని హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని 2029 జనవరినాటికి పూర్తి చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారుగా 20 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందులో ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తై గృహప్రవేశాలు చేసుకున్నాం. ఇక మిగిలిన 17 లక్షల ఇళ్లు వచ్చే మూడేళ్లల్లో పూర్తవ్వాలి. ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం చేపట్టాలి. వచ్చే ఉగాదికి 5 లక్షల ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. హౌసింగ్ ఫర్ ఆల్ అనే కార్యక్రమాన్ని ఉన్నతాధికారులనుంచి క్షేత్రస్థాయి ఉద్యోగులు అందరూ బాధ్యతగా తీసుకోవాలి. త్వరలో టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఉద్యోగులందరితోనూ సమీక్ష చేస్తాను" అని ముఖ్యమంత్రి వెల్లడించారు.


## ప్రజల తృప్తి చెందితేనే నాకు సంతృప్తి

"ప్రభుత్వం నెరవేర్చాల్సిన హామీ హౌసింగ్ ఫర్ ఆల్. ఈ కార్యక్రమం అమలులో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు... జాప్యం చేయకూడదు. ప్రస్తుతం గుర్తించిన లబ్దిదారులే కాకుండా... ఇంకా అర్హులైనవారిని గుర్తించి లబ్దిదారుల జాబితాలో చేర్చేందుకు సర్వే చేస్తున్నాం. ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలి. అర్హులైన లబ్దిదారుల జాబితా సిద్ధం చేయాలి. ఇలా రూపొందించిన జాబితాను గ్రామాలవారీగా ప్రదర్శించాలి. ప్రజలు తృప్తి చెందితేనే నాకు సంతృప్తి. గృహ నిర్మాణాల్లో భాగంగా ఎవరైనా స్థలం కావాలని అడిగితే స్థలం ఇవ్వండి. అలాగే తమకు స్థలాలున్నాయని లబ్దిదారులు చెబితే... వాళ్లకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి అప్డేట్ ఆన్‌లైన్లో ఉండేలా చూడాలి. ఇక ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించే విధంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టేలా చూడాలి. పీఎంఏవై 1.0 హౌసింగ్ స్కీములోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీవీటీజీ వంటి సామాజిక వర్గాలకు అదనంగా చెల్లిపులు జరుపుతున్నాం. ఇప్పుడు ముస్లిం మైనార్టీలకూ అదనంగా రూ.50 వేలు చెల్లిస్తాం. దీనికోసం 18 వేల ముస్లిం మైనార్టీల లబ్దిదారులకు రూ.90 కోట్లు అవసరమవుతాయి. మనం ఆయా వర్గాలకు చేకూరుస్తోన్న అదనపు సాయాన్ని వారికి వివరించాలి" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## నరేగా తరహాలో...

"గత ప్రభుత్వ కక్ష సాధింపులో భాగంగా 2014-2019 మధ్య చేపట్టిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించిన కొందరు లబ్దిదారులకు బిల్లులు రాకుండా చేసింది. దీనివల్ల రూ.920 కోట్ల మేర బిల్లులు పెండింగులో పడ్డాయి. ఈ బిల్లులను మళ్లీ రప్పించేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపండి. ఆ బిల్లుల్ని గత ప్రభుత్వం ఏవిధంగా అడ్డుకుందో వివరించండి. 2014-19 మధ్య కాలంలో జరిగిన నరేగా పనులకు సంబంధించిన బిల్లులను గత ప్రభుత్వం ఇదే తరహాలో ఆపేసింది. అయితే ఆ బిల్లులను మళ్లీ స్ట్రీమ్ లైనులో పెట్టి బిల్లుల వచ్చేలా చేశాం. అదే తరహాలో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించి పెండింగు బిల్లులను రప్పించేలా కృషి చేయండి" అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో 2014-19 మధ్య 8 లక్షల గృహాలు నిర్మిస్తే.. 2019-24 మధ్య 5.8 లక్షల ఇళ్లను నాటి ప్రభుత్వం నిర్మించినట్టు అధికారులు వివరించారు. సమీక్ష సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు



- 175 నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేయాలి
- ఫార్మర్ యాప్‌తో రైతుకు చేరువగా సాంకేతికత
- రైతన్నా- మీకోసం కార్యక్రమంలో నేనూ పాల్గొంటా
- సాగుదారు, వినియోగదారుకి లాభం కలిగేలా చర్యలు
- వ్యవసాయశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబునాయుడు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా రైతులకు అత్యధిక ప్రయోజనం కల్పించే అవకాశముందని స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ శాఖపై సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కె అచ్చెన్నాయుడు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు, వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈనెల 24నుంచి 29 వరకూ.. అలాగే డిసెంబరు 3న నిర్వహించనున్న రైతన్నా -మీ కోసం కార్యక్రమంలో తానూ పాల్గొంటానని సీఎం స్పష్టం చేశారు.

కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని సీఎం ఆదేశించారు. ఆర్ఎస్కే పరిధిలోని ప్రతీ రైతు ఇంటికీ సీఎం లేఖను అందించటంతో పాటు నిర్దేశించిన పంచసూత్రాలను వివరించి చెప్పాలని పేర్కొన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్‌లో అత్యుత్తమ సాగు విధానాలు పాటించేలా చైతన్యం కలిగించాలని నిర్దేశించారు. నీటి భద్రతలో భాగంగా భూగర్భజలాలు, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వల వివరాలతోపాటు సమర్థ నీటి నిర్వహణవల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలన్నారు. డిమాండ్ డ్రివెన్ అగ్రికల్చర్‌లో భాగంగా వాణిజ్య, అంతర ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి సేద్యం గురించి చెప్పాలన్నారు. అగ్రిటెక్‌లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, శాటిలైట్ టెక్నాలజీలాంటి అంశాలు ఉండాలని సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్‌లో భాగంగా వాల్యూ ఎడిషన్, ఎఫ్‌పీఓలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రొడెక్టు పర్ఫెక్షన్, ప్యాకింగ్‌లాంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. మద్దతు ధరలు, పీఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు బజార్లు, మార్కెటింగ్ వివరాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ తయారు చేసిన ఫార్మర్ యాప్‌ను ప్రతీ రైతుకూ చేరువ చేయాలని సీఎం సూచించారు. యాప్ ద్వారా వ్యవసాయ భూమి, పంటసాగు వివరాలు, వాతావరణ సలహాలు, తెగుళ్లకు సంబంధించిన హెచ్చరికలు, మార్కెట్ ధరలు, భూసార పరీక్షలు, మార్కెట్ ఇంటెలిజెన్స్‌లాంటి వివరాలను అందించాలన్నారు. రియల్ టైమ్‌లో సమాచారం అందితేనే రైతులకు ప్రయోజనం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, అక్వాకల్చర్ అసిస్టెంట్లు మంచి సేవలు అందిస్తున్నారని సీఎం కొనియాడారు. రైతన్నా- మీకోసం కార్యక్రమాన్ని రైతుల వద్దకు తీసుకెళ్లటంలో వారంతా ముఖ్యపాత్ర పోషించాలని చంద్రబాబు సూచించారు.

## అరటికి మార్కెటింగ్ కల్పించండి

అరటి ధర పడిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అనంతపురం, కడప, నంద్యాల జిల్లాల్లో 40 వేల హెక్టార్లలో అరటి సాగు జరిగినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశాలాంటి రాష్ట్రాల్లో ఉత్పత్తి గణనీయంగా పెరగటం, వర్షాల కారణంగా ఎగుమతి వెరైటీ దెబ్బతినటంతో ధరలు పడిపోయాయని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం చంద్రబాబు.. అరటి రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని ఆదేశించారు. అలాగే మార్కెటింగ్ కల్పించాలని సూచించారు. పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యాన ఉత్పత్తులను జలరవాణా, రైలు రవాణాతోపాటు అవసరమైతే ఎయిర్ కార్గో ద్వారా రవాణా చేసేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లపై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసినా రైతులు ఇబ్బందులు ఎదుర్కోవటంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పత్తి రైతులు నష్టపోవడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దీనిపై కేంద్రానికి లేఖ రాయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# సంజీవని.. దేశానికే దిక్సూచి!

- కుప్పం పైలెట్ ప్రాజెక్టు.. గేమ్‌ఛేంజర్ కానుంది
- దీన్ని రాష్ట్రానికీ విస్తరించే ప్రణాళికలు సిద్ధం చేయండి
- ఏప్రిల్ 1నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీపై కార్యాచరణ
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలతో ప్రజలకే లాభం
- వైద్య కళాశాలలు పూర్తయితే గ్రామీణ ప్రాంతాలకూ ఆధునిక వైద్యం
- వైద్యారోగ్యశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో చేపడుతున్నా... పర్యవేక్షణ, అజమాయిషీ మాత్రం ప్రభుత్వమే చేపడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా మెడికల్ కాలేజీల నిర్మాణం, కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్శల్ హెల్త్ స్కీంపై అధికారులతో చర్చించారు. పీపీపీ కింద తొలి విడతలో చేపట్టనున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రక్రియపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో భాగంగా నాలుగు దశలు దాటామని.. వచ్చే నెలాఖరుకు టెండర్ ప్రక్రియ పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు. మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి వచ్చేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

పీపీపీ విధానంలో చేపడుతున్న వైద్య కళాశాలల ద్వారా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే అందే ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలకూ విస్తరిస్తాయని అన్నారు. ప్రజలకు, విద్యార్థులకు అంతిమంగా మొత్తం సమాజానికి ఈ మెడికల్ కాలేజీలతో ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు.

"ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఒక్కో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 50 ఎకరాలు కేటాయించాం. 50 ఎకరాల్లో 25 ఎకరాలు మెడికల్ కాలేజీ, ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలి. మిగిలిన 25 ఎకరాల్లో నర్సింగ్, పారామెడికల్, డెంటల్‌లాంటి ఆయుర్వేద, వెల్‌నెస్ సెంటర్, యోగా కేంద్రాలు ఏర్పాటు చేసి ఇంటిగ్రేట్ చేయాలి.

ఆస్పత్రుల్లో 70 శాతంమేర పడకలు పేదలకు ఉచితంగా కేటాయిస్తున్నాం. అలాగే వైద్య సేవలు కూడా ఉచితంగానే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వివిధ మోడళ్లల్లో నిర్వహిస్తున్న ఆస్పత్రులున్నాయి. వాటిని ఆధ్యయనం చేయండి. రోగులకు మెరుగైన, నాణ్యమైన సేవలు సులభంగా అందాలి. ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ఈ వైద్య కళాశాలలు పనిచేసేలా చూడాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ చేస్తున్న ఆస్పత్రులకు రేటింగ్ ఇవ్వాలి. నీతి ఆయోగ్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగానే ప్రమాణాలు, నిబంధనలు ఉండాలి" అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

### దేశానికే దిక్సూచి సంజీవని ప్రాజెక్టు

కుప్పంలో పైలట్‌గా అమలు చేస్తున్న డిజినెర్వ్ సెంటర్ సంజీవని ప్రాజెక్టు రాష్ట్రానికి ఓ గేమ్ చేంజర్‌గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగంలో దేశం మొత్తానికి ఓ దిక్సూచిగా ప్రాజెక్టు నిలిచే అవకాశం ఉంటుందని అన్నారు. డిజిటల్ హెల్త్ రికార్డుల ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తామన్నారు. ప్రస్తుతం కుప్పంలో పైలట్‌గా చేస్తున్న సంజీవని ద్వారా 3.38 లక్షలమందికి సంబంధించిన ఆరోగ్య వివరాలను సేకరించాలని సూచించారు. కుప్పంలో రిజిస్టరైన ప్రజలకు పరీక్షలు నిర్వహించి వ్యాధుల ప్రొఫైల్స్‌ను సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి, డిజిట్ హెల్త్ రికార్డులు సిద్ధం చేశామని తెలిపారు. 49 వేలమంది రోగులకు సంబంధించిన డేటాను సేకరించామని అధికారులు తెలిపారు. బ్లడ్ ప్రొఫైల్, అనీమియా, కార్డియాక్ ప్రొఫైల్, కిడ్నీ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్, డయాబెటీస్‌లాంటి వాటిని గుర్తించి డేటా రూపొందించామని వివరించారు. 2026 జనవరి 1నుంచి చిత్తూరు జిల్లా మొత్తానికి ఈ సంజీవని ప్రాజెక్టును ప్రారంభించనున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రానికి కూడా ఈ ప్రాజెక్టును విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సంజీవని ప్రాజెక్టు సమర్థంగా అమలుచేస్తే వైద్యారోగ్యంలో ప్రభుత్వం చేసే వ్యయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందన్నారు. టాటా- బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్న ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శం కావాలని సీఎం ఆకాంక్షించారు. వీటితోపాటు రాష్ట్రంలో ప్రత్యేకంగా నేచురోపతి ఆస్పత్రితోపాటు యోగా కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### ప్రజారోగ్యంలో ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానం

రాష్ట్రప్రభుత్వం అమలు చేయనున్న యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్సు విధానాన్ని 2026 ఏప్రిల్ 1నుంచి అమల్లోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 12 లక్షల క్లెయిమ్‌లు ఆస్పత్రులనుంచి ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టుకు వస్తున్నాయని తద్వారా నెలకు రూ.330 కోట్ల వ్యయం చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో.. ఏ వ్యాధికి ఎంత వ్యయం చేస్తున్నామో విశ్లేషించాలని సీఎం సూచించారు. ప్రత్యేకించి ప్రజారోగ్యంలో ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానం ద్వారా వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వం చేస్తున్న వ్యయంతోపాటు ప్రజల వ్యక్తిగత వ్యయం కూడా తగ్గేలా చూడాలని స్పష్టం చేశారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించేందుకు ఓ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ముఖ్యమంత్రి వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సమీక్షకు వీడియో కాన్ఫరెన్సు ద్వారా వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరయ్యారు. సమీక్షలో వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సౌరబ్ గౌర్, వీరపాండియన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా పురోభివృద్ధే లక్ష్యం

## ప్రపంచ మత్స్యకార దినోత్సవాన సీఎం చంద్రబాబు హామీ




అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంగా ఆక్వారంగాన్ని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు మనల్ని బ్లూ ఎకానమీలో దేశంలోనే ముందు నిలిపాయి. రాష్ట్ర జీఎస్డీపీలోనూ మత్స్యరంగానిదే అగ్ర వాటా. దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. వేట నిషేధ సమయంలో 'మత్స్యకారుల సేవలో" పథకం కింద 1,29,178మందికి రూ.20,000 చొప్పున ఆర్థికసాయంగా రూ.259 కోట్లు అందించాం. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించాం. ఆక్వారంగం బలోపేతానికి రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆక్వారంగాన్ని ఆంధ్రప్రదేశకు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని మాటిస్తున్నాను" అని పేర్కొన్నారు.

# మీ బోధనా విధానాలు భేష్

## - ప్రభుత్వ టీచర్‌కు మంత్రి లోకేష్ అభినందనలు



అమరావతి (చైతన్యరథం): వినూత్న పద్ధతులతో పిల్లలకు విద్యా,బుద్ధులు నేర్పుతున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిపై విద్య,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ప్రశంసలు కురిపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, చింతలూరు గ్రామం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వుడతా వెంకటేశ్వర రావు మాస్టారు.. బోధిస్తున్న Activity Based Learning పద్ధతులు చాలా బాగున్నాయని అభినందించారు. పిల్లలకు TaRL (Teaching at Right Level) కిట్, క్షేత్ర పర్యటనలు, ప్రయోగాల ద్వారా బోధిస్తున్న తీరు ఆకట్టుకునేలా ఉంది. మీ పాప వుడతా వైష్ణవిని ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తూ, ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచిన మీకు అభినందనలు. బడి ఆవరణలో కిచెన్ గార్డెన్ ద్వారా కూరగాయలు, న్యూట్రీ గార్డెన్ ద్వారా పండ్లు పండిస్తూ.. పిల్లలకు సేంద్రియ వ్యవసాయం, పోషక విలువల గల ఆహారం, పర్యావరణ పరిరక్షణ గురించి బోధిస్తున్న తీరు స్ఫూర్తిగా నిలుస్తోంది. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సామాజిక అంశాలు, వినూత్న బోధనా పద్ధతుల గురించి విద్యార్థుల్లో చైతన్యం నింపే వీడియోలు చాలా బాగున్నాయని మంత్రి లోకేష్ ప్రశంసించారు.

# మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి

## - మంత్రి లోకేష్ ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకారులందరికీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్యకారుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందన్నారు. వేట నిషేధ సమయంలో భృతిని రూ.20వేలకు పెంచామన్నారు. మత్స్యకారుల జీవనోపాధికి ముప్పుగా మారిన వైసీపీ హయాంలో తెచ్చిన జీవో నంబరు 217 మా ప్రభుత్వం రద్దు చేసింది. లక్షలాది మంది ఉపాధికి భరోసా కల్పించాం. మత్స్య సంపద ఉత్పత్తిలోనూ రాష్ట్రాన్ని అగ్రపథాన నిలుపుతామని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

# ఇకనుంచి 'కలలకు రెక్కలు'!

- వచ్చే విద్యాసంవత్సరం నుంచే పథకం అమలు
- కళాశాలల్లో ఆత్మహత్యల నివారణకు కమిటీలు
- 26న పాఠశాల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహణ
- అనుమతిలేని ప్రైవేటు జూనియర్ కళాశాలలపై చర్యలు
- విద్యాశాఖ, స్కిల్ డెవలప్‌మెంట్‌పై సమీక్షలో మంత్రి లోకేష్



అమరావతి (చైతన్య రథం): వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థినులకు 'కలలకు రెక్కలు' పథకాన్ని అమలు చేసేందుకు విధివిధానాలను సిద్ధం చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో కళాశాల విద్య, ఇంటర్మీడియట్, పాఠశాల విద్యాశాఖ, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం 3 గంటలకు పైగా లోకేష్ సుదీర్ఘంగా సమీక్షించారు. "స్వదేశంతోపాటు విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించాలన్న ఆసక్తిగల విద్యార్థినులకు 'కలలకు రెక్కలు' పథకం కింద సాయం అందిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం మన రాష్ట్రానికి చెందిన 27,112 మంది విద్యార్థినులు విదేశాల్లో విద్యనభసిస్తున్నారని, స్వదేశంలో 88,196మంది ఉన్నత చదువులు చదువుతున్నట్టు అధికారులు వివరించారు. విదేశీ విద్య పథకం ఏవిధంగా అమలు చేయాలన్న విషయంపై కూడా సమావేశంలో చర్చించారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై మంత్రి లోకేష్ ఆందోళన వ్యక్తంచేశారు. విద్యార్థుల ఆత్మహత్యల నివారణ మార్గాలను సూచించేందుకు శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉమ నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో కమిటీ నియమిస్తున్నట్టు చెప్పారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రయివేట్ రెసిడెన్షియల్ కళాశాలల్లో సౌకర్యాల మెరుగు, విద్యార్థులపై వత్తిడి తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అనుమతులు లేకుండా నడిచే ప్రయివేట్ కళాశాలలపై చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ చదివే విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదునిచ్చి ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల సీట్లు సాధించేలా చూడాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో పెర్ఫార్మెన్స్‌పై దృష్టిసారించాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో విదేశీ యూనివర్సిటీలు, ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకు అనుమతించే విషయమై మంత్రి లోకేష్ అధికారులతో చర్చించారు. ఇటీవల మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా వివిధ యూనివర్సిటీల ప్రతినిధులతో జరిపిన చర్చల పురోగతిపై సమీక్షించారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలతో కొలాబరేషన్‌కు ఆస్ట్రేలియాకు చెందిన వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, జేమ్స్ కుక్ యూనివర్సిటీ, న్యూ క్యాజిల్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్‌వేల్స్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్టు అధికారులు తెలిపారు. ఇంటర్నేషనల్ డిగ్రీలపై దృష్టి సారించాలని మంత్రి లోకేష్ సూచించారు. విశాఖలో ఎడ్యు సిటీ ఏర్పాటు, వరల్డ్ క్లాస్ ఏవియేషన్ యూనివర్సిటీ, అమెరికన్ రైడర్ తరహాలో అంతర్జాతీయస్థాయి ఫ్లయింగ్ స్కూలు, ఎంఆర్ఓ, పైలట్ గ్రౌండ్ హ్యాండిల్, కస్టమర్ సర్వీసులను ఏర్పాటుపై దృష్టి సారించాలని, 50శాతం గ్లోబల్ వర్క్ ఫోర్స్ విశాఖనుంచే సిద్ధం కావాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు మనోభీష్టమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా 26 డిప్లొమో కోర్సుల కరిక్యులమ్‌లో మార్పులు చేస్తున్నట్టు చెప్పారు. గుజరాత్‌కు చెందిన నామ్ టెక్ సంస్థ రాష్ట్రంలో 3 హబ్స్ (విశాఖపట్నం, అనంతపురం, చిత్తూరు) పరిధిలో 13 స్పోక్స్‌లను అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటిఐలను భారీ పరిశ్రమలతో అనుసంధానిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే సమీప ఐటిఐలతో బ్లూస్టార్, అమర్ రాజా, లారస్ ల్యాబ్, డిక్సన్, హెచ్‌పిసిఎల్‌తో టైఅప్ చేశామని అన్నారు. పిఎం కౌశల్ వికాస్ యోజన కింద 21,540 మందికి షార్ట్ టెర్మ్ ట్రైనింగ్ అందించడానికి కేంద్రం నుంచి అనుమతి లభించిందని వివరించారు. రాష్ట్రంలోని డిగ్రీ, పీజీ, యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో 485 ఎంప్లాయబిలిటీ స్కిల్ సెంటర్స్ (ఈఎస్‌సీఎస్) ఏర్పాటు చేశామని అన్నారు.

పాఠశాల విద్యపై మంత్రి లోకేష్ సమీక్షిస్తూ... విలువలతో కూడిన విద్యపై ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు సమక్షంలో రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ అసెంబ్లీ (మాక్ అసెంబ్లీ)ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. ఆ సందర్భంగానే బాలల భారత రాజ్యాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరిస్తారని తెలిపారు. ఇందులో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ స్కూల్ అసిస్టెంట్ టీచర్లను మార్చిలో సింగపూర్ పంపించి, అక్కడి బోధనా పద్ధతులపై అధ్యయనం చేయాలని కోరారు. తర్వాత వేసవిలో పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయులను ఫిన్‌ల్యాండ్ పంపించాలన్నారు.

దేశంలోనే తొలిసారిగా యు డైస్‌తో ఎస్ఎస్‌సి నామినల్ రోల్స్‌ను విజయవంతంగా అనుసంధానించినట్టు చెప్పారు. నామినల్ రోల్స్ వివరాలు సరిగా ఉన్నాయో లేదో మరోసారి పరిశీలించాలని సూచించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ బేస్‌లైన్ సర్వే ఈనెల 24నుంచి డిసెంబర్ 7వరకు ఉంటుందని వివరించారు. డిసెంబర్ 5న మెగా పీటీఎంను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి లోకేష్ సూచించారు. టెట్‌కు సంబంధించి ఈనెల 23తో గడువు ముగుస్తుందని, ఇప్పటివరకు 1,94,014 మంది దరఖాస్తు చేసుకున్నట్టు చెప్పారు. ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్షకు సంబంధించి కేసు పురోగతిపై ఆరాతీశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల్లో ప్రమాణాల మెరుగుదల, ఫలితాల సాధనే తమ ఏకైక లక్ష్యమని, ఇందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్త, ఇంటర్మీడిట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్‌మెంట్ సీఈవో గణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బోధనేతర బాధ్యతలుండవు

- ఉపాధ్యాయులకు హామీనిచ్చిన విద్యా మంత్రి
- లెర్నింగ్ అవుట్‌కమ్స్‌పై దృష్టిపెట్టాలని సూచన
- ఉపాధ్యాయ సంఘ నేతలతో మంత్రి లోకేష్ భేటీ



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధ్యాయ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టిసారించి పరిష్కరిస్తున్నామని విద్యా మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులంతా లెర్నింగ్ అవుట్ కమ్స్‌పై శ్రద్ధపెట్టాలని విజ్ఞప్తిచేశారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, మాజీ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. లోకేష్ స్పందిస్తూ... గత 17 నెలల్లో 423 సమస్యలను ఫ్యాప్టో ద్వారా నా దృష్టికి తెచ్చారు. ఇందులో 200 సమస్యలు పరిష్కరించాం. 81సమస్యలు పరిష్కార యోగ్యమైనవి కావు. 72 విజ్ఞాపనలు పాలసీ మేటర్స్‌కు సంబంధించినవి. 71 సమస్యలు కోర్టుల పరిధిలో ఉన్నాయని స్పష్టం చేశారు. వచ్చేనెలలో మెగా పీటీఎం వినా ఈ విద్యా సంవత్సరంలో మరే ఇతర విద్యేతర పనులు ఉపాధ్యాయులకు ఉండవని హామీ ఇచ్చారు. డిఇఓ, ఎంఇఓలు కేవలం లెర్నింగ్ అవుట్‌కమ్స్‌పైనే దృష్టిపెట్టాలని, వారికి సర్వీసు రూల్స్ బాధ్యతలు అప్పగించబోమని స్పష్టంచేశారు. కడప మోడల్ స్మార్ట్ కిచెన్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఏపీటీఎఫ్ నాయకులు మంత్రి దృష్టికి తెచ్చారు. 'టెట్ నుంచి 2011కి ముందు ఉద్యోగంలో చేరిన ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి. ఇన్ సర్వీసు టీచర్లకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించి, కటాఫ్ మార్కులను 45శాతానికి తగ్గించాలి. 2003కి ముందు సర్వీసులో చేరిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మెమో 57ని అమలుచేయాలి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంను సమాంతర మాధ్యమంగా కొనసాగించాలి. మండలానికి ఒక తెలుగుమీడియం స్కూలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం అమలుచేస్తున్న 9 రకాల స్కూళ్ల విధానాన్ని సమీక్షించి, 1నుంచి 5 తరగతులను ఉన్నత పాఠశాలల నుంచి విడదీయాలి. ఉమ్మడి సర్వీసు రూల్స్‌పై ప్రత్యేకంగా దృష్టిపెట్టి, దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్యను పరిష్కరించాలి' అని విజ్ఞప్తి చేశారు.

అలాగే.. 'స్కూలు అసిస్టెంట్లను ఎంఇఓలుగా నియమించే విధానానికి స్వస్తిపలకాలి. ఎంఇఓలుగా ప్రధానోపాధ్యాయులనే నియమించాలి. జిల్లా పరిషత్ యాజమాన్యాల్లోని గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులను కూడా నియమించాలి. క్లస్టర్లలో ఖాళీగా ఉన్న టీచర్లను అధికసంఖ్యలో విద్యార్థులు గల పాఠశాలల్లో నియమించాలి.

ఐటిడిఏలలో పండిట్ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలి. కెజిబివిల్లో టీచర్లకు టైమ్ స్కేల్ ఇవ్వాలి. మోడల్ స్కూలు ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్ రూపొందించి, గవర్నమెంట్, జిల్లాపరిషత్ వారితో సమానంగా విధివిధానాలు అమలుచేయాలి. పరీక్షలు దగ్గరపడుతున్నందున 2025లో బదిలీల్లో ఖాళీ అయిన సబ్జెక్ట్ టీచర్ పోస్టుల స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. ప్రతి మూడు నెలలకోసారి ఉపాధ్యాయుల సమస్యలపై సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలి. అసెస్‌మెంట్ పుస్తకాలకు సంబంధించి మార్కులను అప్‌లోడ్ చేయడం భారంగా మారింది. దీనిని పునఃసమీక్షించాలి. ఉపాధ్యాయులను బోధనేతర పనులనుంచి మినహాయించాలి. యాప్‌ల అప్‌లోడ్ భారాన్ని తగ్గించాలి. ప్లస్ 2 పాఠశాలల్లో జూనియర్ లెక్చరర్, పీఈటీ పోస్టులను భర్తీచేయాలి. 78సంవత్సరాల సుదీర్ఘ చరిత్రవున్న ఏపీటీఎఫ్‌కు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం కల్పించాలి' అని కోరారు. ఏపీటీఎఫ్ నేతల విజ్ఞాపనలపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.




# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల

# చెల్లింపునకు చర్యలు తీసుకుంటాం

- సాధ్యమైనంత త్వరగా వర్సిటీల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు
- విద్యాసంస్థల్లో రాజకీయ ప్రసంగాలు, జెండాలను అనుమతించం
- విద్యార్థి, యువజన సంఘాల నేతలతో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లిస్తామని, ఈ విషయంలో ప్రయివేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై వత్తిడితెస్తే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ సమావేశమైంది. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.4,200 కోట్ల రూపాయలు పెండింగ్‌లో పెట్టిందని, ఆ సొమ్మును కూడా ఆర్థిక వెసులుబాటు చూసుకొని దశలవారీగా చెల్లిస్తామన్నారు. ఈ సందర్భంగా 11 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని విద్యార్థి, యువజన సంఘ నేతలు మంత్రి లోకేష్‌కు సమర్పించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విద్యార్థి సంఘ నాయకులకు ఆయా విద్యాసంస్థల పనివేళలు పూర్తయిన తర్వాత రాజకీయేతర సమస్యలపై చెప్పుకోవడానికి ప్రత్యేక వేదికకు అవకాశమిస్తామన్నారు. విద్యార్థి సంఘాలు కళాశాలల్లో నిర్వహించే యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ క్యాంపెయిన్‌కు సహకరిస్తామన్నారు. అపార్ ఐడితో అనుసంధానం ద్వారా విద్యార్థుల బస్‌పాస్‌ల జారీకి సులభతరమైన విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. రాష్ట్రంలోని కళాశాలలు, యూనివర్సిటీల్లో రాజకీయ ప్రసంగాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచేశారు.

ఈసారి కళాశాలల్లో అడ్మిషన్లు ఆలస్యం కాకుండా తగుచర్యలు చేపడతామన్నారు. వచ్చే ఏడాది కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లకు సంబంధించిన షెడ్యూలును ఈ ఏడాదే ప్రకటిస్తామని, షెడ్యూలు ప్రకారమే సెట్‌ల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. వివిధ యూనివర్సిటీల్లో మిగిలినపోయిన సీట్లకు నేరుగా అడ్మిషన్లకు అవకాశం కల్పించాలని విద్యార్థి సంఘ నేతలు కోరగా, బేసిక్ ఎగ్జామినేషన్ పాస్ కావాల్సిందేనని స్పష్టంచేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో 4,300 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, న్యాయపరమైన చిక్కులను అధిగమించి సాధ్యమైనంత త్వరగా వాటిని భర్తీచేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థి యువజన సంఘాల జేఏసీ మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చిన సమస్యల వివరాలిలావున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి. విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘ నేతల ప్రవేశాన్ని నిషేధిస్తూ విడుదల చేసిన ఉత్తర్వులను ఉపసంహరించాలి. డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్లను రద్దుచేసి ఆఫ్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. పేద విద్యార్థులకు పిజి విద్యను దూరంచేసే జిఓ నెం.77ని రద్దుచేయాలి. కామన్ పిజి సెట్ విధానాన్ని రద్దుచేసి ప్రతి యూనివర్సిటీకి ప్రత్యేకంగా ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించాలి. పీపీపీ విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటును నిర్మించే జిఓ నెం.107, 108లను రద్దుచేయాలి. రాష్ట్రవ్యాప్తంగా వర్శిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడాలి. గత ప్రభుత్వం మూసివేసిన 2వేలకు పైగా పాఠశాలలను పునఃప్రారంభించాలి. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలి. ఇటీవల కాలంలో సంక్షేమ హాస్టళ్లలో సంభవిస్తున్న ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఖాళీగావున్న వార్డెన్, కుక్, కమాటీ, వాచ్‌మెన్ పోస్టులను భర్తీచేయాలి. యూనివర్సిటీలు, కళాశాలల్లో విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలి. గత ప్రభుత్వం విద్యార్థి సంఘ నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఏపీ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ నాయకులు విజ్ఞప్తిచేశారు. సమావేశంలో వీఎంఆర్ డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, శాప్ చైర్మన్ రవినాయుడు, కె.శివారెడ్డి, బి నాజర్ జీ, జి వాలరాజు (ఏఐఎస్ఎఫ్), కె.ప్రసన్న, పి.రామ్మోహన్ (ఎస్ఎఫ్ఐ), భాస్కర్, వినోద్ (పిడిఎస్‌యు), వి.శ్రీనివాసరావు (ఎన్ఎస్‌యుఐ), ఎల్.భానుసూరి (పిడిఎస్ఓ), జి.రామన్న, వై.రాము (డివైఎఫ్ఐ), పి.రాజేంద్రబాబు, యుగంధర్ (ఏఐవైఎఫ్) తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించి.. తోడుగా ఉంటాం



- కుప్పం ప్రజలకు భువనేశ్వరి భరోసా
- ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ

కుప్పం (చైతన్యరథం): సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని కుప్పం నియోజకవర్గ ప్రజలకు సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు. నియోజకవర్గ పర్యటనలో మూడోరోజు శుక్రవారం శాంతిపురం మండలం శివపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో స్థానిక ప్రజల నుంచి ఆమె వినతులు స్వీకరించారు. సమస్యలతో వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పలువురు టీడీపీ నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# కరువు రహిత రాష్ట్రమే సీఎం చంద్రబాబు లక్ష్యం

- కృష్ణా జలాలు తెచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారు
- కుప్పానికి పరిశ్రమల రాకతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి
- ఉపాధి పొందడం కాదు.. ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలి
- మహిళలతో ముఖాముఖిలో నారా భువనేశ్వరి
- 3వ రోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భువనమ్మ
- గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- తుమ్మిసి పెదచెరువు వద్ద జలహారతి
- మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం



కుప్పం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. కృష్ణా జలాలు తీసుకొచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారన్నారు. మహిళలకు ఆర్థిక భద్రత అవసరమని, స్వయం ఉపాధి ద్వారా వారికి మరింత ఆదాయం లభిస్తుందన్నారు. 3వ రోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా శుక్రవారం పలు కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత

నడింపల్లి గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి ముందుగా గంగమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. వారితో కలిసి కోలాటం ఆడారు. ఆపై వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో చంద్రబాబు డ్వాక్రా వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. నేడు డ్వాక్రా మహిళలు బ్యాంకుల నుంచి వేల కోట్ల రుణాలు తీసుకుని సకాలంలో చెల్లిస్తూ పారిశ్రామికవేత్తల స్థాయికి ఎదిగారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా చేయగలరు. మన వల్ల ఏమీ కాదు అనే భావన నుంచి ముందు బయటకు రావాలి. ఎదురుదెబ్బలు తగులుతుంటాయి. వాటి నుంచి నేర్చుకుని మందుకు నడవాలి. మహిళల్లో ప్రతిభను వెలికితీసి వారికి సరైన శిక్షణ ఇవ్వడం ద్వారా పారిశ్రామిక వేత్తలుగా తయారుచేయడంలో ఎలీప్ చేస్తున్న కృషి అభినందనీయం.

రమాదేవి ఆమె టీం సభ్యులంతా ఎలీప్ ద్వారా అనేకమంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామివేత్తలుగా తీర్చిదిద్దారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కూడా మహిళల ఆర్థిక ప్రగతికి పాటుపడుతున్నాం. వారి స్వయం ఉపాధికి చేయూత అందిస్తున్నాం. టైలరింగ్, మగ్గం, చికెన్ కారీ వర్క్‌లో శిక్షణ ఇస్తున్నాం. నడింపల్లిలో 198 మందికి పింఛను అందుతోంది. టిడ్కో కింద 62 గృహాలు, రూ.1.30 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించారు. తల్లికి వందనం పథకం కింద 155 మంది లబ్ధి పొందుతున్నారు. 147 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం అందిందని భువనేశ్వరి వివరించారు.

## దేశంలో ఏపీ నెంబర్ వన్‌గా నిలవాలి

రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశారు. చంద్రబాబు దూరదృష్టితో కుప్పానికి నీటి కష్టాలు తీరాయి. కుప్పంలో ప్రతి గ్రామం పచ్చగా ఉండాలన్నదే ఆయన కోరిక. ఇటీవల కుప్పానికి 7 పరిశ్రమలు వచ్చాయి. త్వరలో మరో 8 సంస్థలు రాబోతున్నాయి. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు భయం గుప్పిట్లో బ్రతికారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. రాష్ట్రంలో గంజాయిపై ఉక్కుపాదం మోపారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మేము ఎంత చేసినా కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేము. నేను నిజం గెలవాలి యాత్ర చేసినప్పుడు టీడీపీ కార్యకర్తలు, కుప్పం ప్రజల ఎంతో సహకరించారు. అలాగే...2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు తరపున నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు మీరు నాపై చూపిన అభిమానాన్ని మర్చిపోలేనని భువనేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.

## కృష్ణమ్మకు జలహారతి

తుమ్మిసి పెద్ద చెరువు దగ్గర జల హారతి కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అంతకుముందు శాంతిపురం నుంచి తుమ్మిసి వరకూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మహిళా ప్రయాణికులతో ముచ్చటించారు. భువనేశ్వరి ఆర్టీసీ బస్సు ఎక్కగానే ఆధార్ తప్పనిసరి అని మహిళా కండక్టర్ అడగటంతో.. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్నావని మహిళా కండక్టర్‌ను భువనేశ్వరి అభినందించారు.











చైతన్యరథం

# దేవత దిగివస్తే, ఆనందం.. ఆశ్చర్యం!



- మహిళా కార్యకర్త ఇంటికి వెళ్లి సర్‌ప్రైజ్ చేసిన నారా భువనేశ్వరి
- కుప్పం పర్యటనలో ఉన్న భువనేశ్వరిని ఇంటికి ఆహ్వానించిన లక్ష్మమ్మ
- కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించి అల్పాహారం తీసుకున్న భువనేశ్వరి



కుప్పం (చైతన్యరథం): అనుకోకుండా ఆ ఇంటికి ప్రత్యేకమైన అతిథి వచ్చారు. సాదాసీదా అతిథి కాదు. ఆ కుటుంబం మొత్తం దేవుడిలా ఆరాధించే అధినాయకుడి సతీమణి ఆమె. ఒక్కసారిగా ఇంటికి వచ్చిన ప్రత్యేక అతిథిని చూసిన ఆ కుటుంబం మొత్తం తొలుత సంభ్రమానికి గురై.. వెంటనే పట్టరాని ఆనందంతో ఉప్పొంగిపోయింది. ఆ ఇల్లు టీడీపీ మహిళా కార్యకర్తది. వచ్చిన అతిథి సాక్షాత్తూ అధినేత నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి.

నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ స్థానిక ప్రజలతో మమేకం అవుతున్నారు. మొదటి రోజు శాంతిపురం మండలం చెల్దిగానిపల్లి పర్యటనలో నారా భువనేశ్వరిని కలిసిన లక్ష్మమ్మ అనే బీసీ మహిళ తమ ఇంటికి రావాల్సిందిగా ఆహ్వానించింది. తప్పకుండా వస్తానని హామీ ఇచ్చిన భువనేశ్వరి శుక్రవారం లక్ష్మమ్మ ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని ఆనందాశ్చర్యాలకు గురి చేశారు. తాము ఎంతో ఆరాధించే బాబన్న భార్య భువనమ్మ తమ ఇంటికి రావడంతో లక్ష్మమ్మ కుటుంబసభ్యుల ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి. భువనేశ్వరిని సాదరంగా స్వాగతించి చీరను బహుకరించారు. వారి యోగక్షేమాలు కనుక్కుని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయో భువనేశ్వరి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అల్పాహారం తీసుకుని శాంతిపురంలోని నివాసానికి బయలుదేరి వెళ్లారు.





## కృష్ణమ్మకు భువనమ్మ జలహారతి



కుప్పం (చైతన్యరథం): కుప్పం నియోజకవర్గ పర్యటనలో మూడోరోజు శుక్రవారం రామకుప్పం మండలం, విజలాపురం గ్రామంలో జల హారతి కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు.



## మొక్కలు నాటిన భువనేశ్వరి

కుప్పం(చైతన్యరథం): కుప్పం నియోజకవర్గ పర్యటనలో మూడోరోజు శుక్రవారం శాంతిపురం మండలం కెనమకులపల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.



## టీచర్ మృతి బాధాకరం

- మంత్రి లోకేష్ సంతాపం
- కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుదని హామీ

అమరావతి (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం, రాజానగరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వేదిక నిర్మాణం వద్ద జరిగిన ప్రమాదంలో ఇంగ్లీష్ అసిస్టెంట్ జ్యోత్స్న బాయి మృతి చెందడం బాధాకరమని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. ఆమె మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. టీచర్ కుటుంబానికి అన్ని విధాలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ప్రమాదంపై దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పాఠశాలల ఆవరణలో ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి లోకేష్ సూచించారు.

# అవినీతి మచ్చలేని విజనరీ లీడర్

ఎన్ని కుట్రలు ఎదురైనా, ఎన్ని తప్పుడు ఆరోపణలు కురిసినా, ఎన్ని నక్కజిత్తుల వేటలు జరిగినా -నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ విజయశీలుడే! నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఒక్క అవినీతి మచ్చ కూడా లేని విజనరీ లీడర్ ఆయన. ప్రజా సమస్యల కోసం పోరాడినందుకు, ప్రభుత్వాల మెదలు వంచినందుకు కక్ష సాధింపుగానే వచ్చిన కేసులు తప్ప -ప్రజాధనం దుర్వినియోగం చేశాడని ఒక్కచోట కూడా ఒక్క ఆధారం ఎవరూ చూపించలేకపోయారు.



## ఆరోపణలు నిరూపించలేని తండ్రీకొడుకులు

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తండ్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం చంద్రబాబు మీద కక్ష్యసాధింపుతో మొత్తం 28 కేసులు వేసి ఏమీ నిరూపించలేక తోక ముడిచాడు. హైకోర్టునుంచి సుప్రీంకోర్టు వరకు ఏ ఒక్కటీ నిలబడలేదు. ఐఎంజీ భూముల కేసులో 2012లో వైఎస్ విజయసాయిరెడ్డి, ఇతరులు పెట్టిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు "చట్టం చదరంగం ఆటకాదు... న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేయడం సరికాదు" అంటూ కొట్టివేసింది. తనకు అంటిన కేసుల బురద అందరికీ అంటించేందుకు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసు, అమరావతి భూకుంభకోణం, ఫైబర్‌గ్రిడ్ అవినీతి కేసు, పోలవరం ప్రాజెక్ట్ అవినీతి ఆరోపణలు, సంధ్యా హిల్స్ భూకుంభకోణం, హెరిటేజ్ ఫుడ్స్ కేసు ఇలా లెక్కలేనన్ని ఆరోపణలతో తన పదవీకాలం మొత్తం కక్షా రాజకీయాలు నడిపిన దుర్మార్గ మనస్తత్వం జగన్మోహన్ రెడ్డిది. అంతటితో ఆగకుండా ఎలాంటి ఆధారంలేని కేసులో 53 రోజులు చంద్రబాబును జైల్లోపెట్టి వికృతానందం పొందాడు.

## జగన్ -"క్విడ్ ప్రో కో" పితామహుడు!

తన తండ్రి ముఖ్యమంత్రి పదవి అడ్డంపెట్టుకుని అక్రమంగా మైనింగ్ లీజులు, ప్రాజెక్టుల కేటాయింపుల రూపంలో క్విడ్ ప్రోకో చేసి 58 కంపెనీలకు లాభం చేకూర్చి.. తాను లక్షల కోట్లకు అధిపతి అయిన నీచ చరిత్ర జగన్మోహన్ రెడ్డిది. 2004-2009 మధ్య వైఎస్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో జగన్మోహన్‌రెడ్డి అనేక అక్రమ లావాదేవీల ద్వారా రూ.43 వేల కోట్లమేర అక్రమ సంపాదన కూడబెట్టారన్న పిటిషన్ మేరకు దీనిపై సీబీఐ విచారణ జరపాలని 2011 ఆగస్టు 10న ఏపీ హైకోర్టు ఆదేశించింది. 2011 ఆగస్టు 17న దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో జగన్ వ్యాపార సామ్రాజ్యంలో అక్రమ పెట్టుబడులు వచ్చాయని, అనేక అక్రమ ఆస్తులు పోగు



చేశారని సీబీఐ పేర్కొంది.

**జగన్మోహన్ రెడ్డి కేసుల చిట్టా**

| | |
|---|---|
| సీబీఐ కేసులు | 11 |
| ఈడీ కేసులు | 07 |
| పోలీస్ కేసులు | 13 |
| జగన్‌పైవున్న మొత్తం కేసులు | 31 |

జగన్‌పై నమోదు చేసిన కేసుల్లో 120బి నేరపూరిత కుట్ర, 420 మోసం, 409 నేరపూరిత ఉల్లంఘన, 477ఎ తప్పుడు లెక్కలువంటి సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.

2012-13 మధ్య జగన్‌పై సీబీఐ 11 ఛార్జిషీట్లు దాఖలు చేసింది. ఈడీ 7 దాఖలు చేసింది. ఇందులో ప్రతి కేసులో జగన్ ఏ1గా ఉన్నాడు.

14ఏళ్లుగా కొనసాగుతున్న మనీలాండరింగ్ కేసులో రూ.793 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది.

కేసుల విచారణ జాప్యం చేయడానికి 39 క్వాష్ పిటిషన్లు, 95 డిస్చార్జ్ పిటిషన్లు దాఖలు చేశారు.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు జగన్‌రెడ్డి ప్రకటించిన ఆస్తులు రూ.2.12 కోట్లు. 2009నాటి ఎన్నికల అఫిడవిట్‌లో అవి రూ.77.40 కోట్లకు చేరాయంటేనే అర్థం చేసుకోవచ్చు.. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని జగన్మోహన్ రెడ్డి ధనదాహం ఎలా తీర్చుకున్నాడో. 'క్విడ్ ప్రో కో' పద్ధతితో హవాలా రూపంలో దోచుకొని అవినీతి చక్రవర్తిగా మారాడు. తదనంతర కాలంలో జగన్ అక్రమాస్తుల కేసుల విచారణ సందర్భంగా ఇంత తక్కువ వ్యవధిలో ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారని న్యాయస్థానాలు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశాయి. చంద్రబాబునాయుడిపై ఉన్న 24 కేసుల్లో ఒక్క కేసుకూ ప్రభుత్వం నుంచి రూపాయి కూడా చెల్లించలేదు. జగన్ తన అక్రమ కేసుల కోసం ప్రభుత్వ లాయర్లను ఉపయోగించి వందల కోట్లు ప్రజాధనాన్ని వృధా చేశాడు.

## న్యాయవ్యవస్థ మీద దాడి - జగన్ స్టైల్

జగన్మోహన్ రెడ్డికి న్యాయవ్యవస్థ మీద ఏమాత్రం గౌరవం లేదు. జగన్‌రెడ్డి అధికారం అనుభవించిన ఐదేళ్లపాటు చేయని అరాచకం లేదు. చీఫ్ జస్టిస్ కుటుంబసభ్యుల మీద తప్పుడు కేసులు పెట్టి, ఆయనపై తప్పుడు ఆరోపణలతో సీజేఐకే లేఖ రాశారు. సోషల్ మీడియా వేదికగా చీఫ్ జస్టిస్‌ని బూతులతో తిట్టించాడు. ఒకవైపు ఏళ్ల తరబడి బెయిల్‌మీద ఉంటూనే అనుచిత వ్యాఖ్యలతో తన సోషల్ మీడియా సైకోలను న్యాయస్థానాలపై ఉసిగొల్పాడు.

13 సంవత్సరాలుగా కేసులు సాగుతున్నా ఒక్కసారి కూడా కోర్టుకు రెగ్యులర్‌గా హాజరు కాలేదు అవినీతి సామ్రాజ్య చక్రవర్తి జగన్మోహన్‌రెడ్డి. పాదయాత్ర, ప్రజాసేవ, రాష్ట్ర ఆర్థికలోటు ఇలాంటి సాకులతో వ్యక్తిగత హాజరునుంచి మినహాయింపు పొందుతూ వచ్చాడు.

అవినీతి కేసులో ఆరేళ్ల తరువాత సీబీఐ కోర్టుకి హాజరైన సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి అతని బ్యాచ్ చేసిన హంగామా చూసి దేశ ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. ఒక తీవ్రమైన కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి ఏకంగా తాను కోర్టులో ఎంతసేపు ఉంటానో స్వయంగా న్యాయస్థానానికి 'షెడ్యూల్' సమర్పించడం దేశ న్యాయ చరిత్రలోనే అరుదైన, విస్మయపరిచే సంఘటన. భారతదేశ ప్రజాస్వామ్యంలో ఇందిరాగాంధీ, జయలలితవంటి వారే కోర్టుకు సైలెంట్‌గా హాజరయ్యారు. అంతేకానీ కోర్టుల్ని భయపెట్టి పబ్బం గడుపుకోవాలని చూడలేదు.

## ఆకాశంలాంటి చంద్రబాబుపై రాయి వేస్తే..

ఓవైపు తాను నేరస్థుడిగా కొనసాగుతూనే, మచ్చలేని చంద్రబాబుపై ఆధారాలు లేకుండా పెట్టిన కేసుల బురద అంటించాలని చూడటం దుర్మార్గమైన చర్య. "చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారు" అని తన అవినీతి సొమ్ముతో నిర్మించుకున్న అసాక్షిలో తరుచూ అసత్య ప్రచారం చేసే జగన్మోహన్‌రెడ్డి గ్యాంగ్‌కి సమాధానంగా ఆ అసాక్షి కూడా మనీలాండరింగ్ వ్యవహారంలో ఉన్నందువల్లే కేంద్ర హోంశాఖ 'సాక్షి' టీవీకి అనుమతులు పునరుద్ధరించకుండా నిలిపివేసింది. జాతీయ నాయకులనుంచి ప్రజల వరకు విశ్వసనీయతను సంపాదించుకున్న నేత చంద్రబాబు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఆయనకు మంత్రం. కాబట్టి, "ఆకాశం మీద రాయి వేస్తే మనకే దెబ్బ" అని దేశంలోనే ఎక్కువకాలం బెయిల్ మీద బయటవున్న చరిత్రలోని మొదటి నేరస్థుడు జగన్మోహన్‌రెడ్డి తెలుసుకుంటే మంచిది.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# సీఎస్‌ల ఎంపికలో చంద్రబాబు సమన్యాయం

- విజయానంద్ సర్వీసు మూడు నెలలు పొడిగింపు
- తదుపరి సీఎస్‌గా సాయిప్రసాద్‌కూ ఏడాది ఛాన్స్
- ప్రభుత్వ వర్గాలలో సాగుతున్న ఆసక్తికర చర్చ

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సర్వీసు పొడిగించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఆయన పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుండగా.. మరో 3 నెలలు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఆయన 2026 ఫిబ్రవరి వరకు సీఎస్ హోదాలో కొనసాగనున్నారు. అనంతరం స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్‌కు సీఎస్గా అవకాశం కల్పించనున్నట్లు సమాచారం. 2026 మే నెలతో సాయిప్రసాద్ పదవీకాలం ముగియనుంది. ఆ తర్వాత కూడా సీఎస్‌గా ఆయననే ప్రభుత్వం కొనసాగించనుంది. ఈమేరకు ఇద్దరు అధికారులకు ప్రభుత్వ పెద్దలనుంచి సమాచారం అందినట్లు తెలుస్తోంది. విజయానంద్‌కు కొనసాగింపు, సాయిప్రసాద్‌కు అవకాశం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇద్దరికీ సమన్యాయం చేసినట్లు అవుతుంది. బీసీ వర్గాల నుంచి తొలి ప్రధాన కార్యదర్శిగా విజయానంద్‌కు 2025 జనవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు అవకాశం ఇచ్చారు. విజయానంద్ అనుభవాన్ని, సమర్థతను గుర్తిస్తూ మూడు నెలలపాటు పదవీ కాలం పొడిగించేందుకు నిర్ణయించారు. ఇదే సమయంలో సాయిప్రసాద్‌కు నష్టం జరగకుండా ఆలోచన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఆయనకు మార్చిలో ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇవ్వడంతోపాటు.. మరో 9 నెలలపాటు అధికార బాధ్యతలు నిర్వర్తించేలా పొడిగింపు అవకాశం ఇవ్వొచ్చని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. దీంతో సాయిప్రసాద్ కూడా సీఎస్‌గా ఏడాది పదవీకాలం పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది. సమర్థత, సీనియారిటీలో ముందున్న ఇద్దరు అధికారుల గౌరవానికి ఏమాత్రం భంగం వాటిల్లకుండా సీఎం చంద్రబాబు సమన్యాయం పాటిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ మేరకు ఇరువురు అధికారులకూ ఇప్పటికే ప్రభుత్వ పెద్దలనుంచి సమాచారం చేరినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.




# చిన్నారులతో భువనమ్మ

కుప్పం (చైతన్యరథం): కుప్పం నియోజకవర్గ పర్యటనలో మూడో రోజు శుక్రవారం శాంతిపురం మండలం కెనమకులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీ వైభవ్ కాంప్లెక్స్‌ను నారా భువనేశ్వరి ప్రారంభించారు. అంతకుముందు విజలాపురం నుంచి రోడ్డు మార్గంలో వస్తుండగా స్కూలు విద్యార్థులను చూసి కారు దిగి వారిని ఆప్యాయంగా పలకరించారు.









## కన్యకా పరమేశ్వరి ఆలయంలో భువనమ్మ పూజలు

కుప్పం (చైతన్యరథం): కుప్పం నియోజకవర్గ పర్యటనలో మూడో రోజు శుక్రవారం రామకుప్పం మండలం ఆనిగానూరులో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయాన్ని నారా భువనేశ్వరి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతి అని, మహిళల ఆర్థిక ప్రగతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని భువనేశ్వరి పేర్కొన్నారు.




# జగన్‌ది ఉన్మాద మనస్తత్వం

- **2029 రప్పా రప్పా కాదు.. లాలూ, శశికళ, గాలి జనార్ధన్ రెడ్డికి పట్టిన గతే పడుతుంది**
- **కోర్టుకు వెళుతూ వీధుల్లో వీరంగం ఎందుకు**
- **చరమాంకానికి జగన్ రాజకీయ జీవితం**
- **మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు**

అమరావతి (చైతన్యరథం): తిరిగి అధికారంలోకి వస్తామంటూ జగన్ పగటి కలలు కంటున్నాడని, 2029 రప్పా రప్పా కాదు.. లాలూ, శశికళ, గాలి జనార్ధన్ రెడ్డికి పట్టిన గతే జగన్‌కూ పడుతుందని మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు హెచ్చరించారు. సీబీఐ కోర్టుకు హాజరైన సందర్భంగా హైదరాబాద్ వీధుల్లో వైసీపీ మూకలతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జరిపించిన వీరంగాన్ని అశోక్ బాబు తీవ్రంగా విమర్శించారు. "చావుకి పెళ్లికి ఒకే భజంత్రి" అనే సామెత జగన్మోహన్ రెడ్డికి సరిగ్గా వర్తిస్తుందని ఎద్దేవా చేశారు. 11 సీబీఐ, 9 ఈడీ చార్జిషీట్లు ఎదుర్కొంటున్న వ్యక్తి కోర్టుకు వెళ్లేటప్పుడు ఇంత హడావుడి చేయడం దేశ న్యాయవ్యవస్థ చరిత్రలోనే ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో లాలూ ప్రసాద్ యాదవ్, పీవీ నరసింహారావు, కేజ్రీవాల్ వంటి సీనియర్ నాయకులు కూడా చాలా నిరాడంబరంగా కోర్టుకు హాజరయ్యారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కాకముందు జగన్ కూడా సాధారణంగానే కోర్టుకు వచ్చేవారని, కానీ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన పద్ధతి మారిందని అశోక్ బాబు ఆక్షేపించారు. ముఖ్యమంత్రి హోదాలో తనకు తీరిక లేదని, కోర్టుకు హాజరైతే రూ. 50 లక్షలు ప్రభుత్వ ఖజానాకు ఖర్చు అవుతుందని చెప్పి, విచారణకు వాయిదాలు అడిగిన వ్యక్తి ఇప్పుడు ప్రత్యేక విమానంలో వచ్చి, వేలాది మందితో బల ప్రదర్శన చేయడం విడ్డూరమని విమర్శించారు. ఈ హడావుడి చూస్తుంటే ఆయన అసెంబ్లీకి వెళ్తున్నారా, కోర్టుకు వెళ్తున్నారా అని సామాన్య ప్రజలు కూడా ఆశ్చర్యపోయారని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు సరిగా హాజరు కాని వ్యక్తికి కోర్టుకు వెళ్లేటప్పుడు ఇంత ఆర్భాటం ఎందుకని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ఒక రకమైన ఉన్మాదంతో కూడిన మనస్తత్వంతో ఉన్నారని, వివేకానంద రెడ్డి హత్య కేసు, టీటీడీ నెయ్యి కుంభకోణం, ఈడీ, సీబీఐ కేసుల రూపంలో అన్ని కేసులు చుట్టుముడుతుండటంతో ఆయన రాజకీయ జీవితం చరమాంక దశకు చేరుకుందని అంచనా వేశారు. జగన్ రెడ్డి రూ.43,000 కోట్ల మేర అక్రమ ఆస్తులు సమకూర్చుకున్నట్లు గతంలో సుప్రీంకోర్టు కూడా వ్యాఖ్యానించిందని అశోక్‌బాబు గుర్తు చేశారు.

**ఇంత ఉన్మాదం ఎందుకు..**

2024 ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీకి 11 సీట్లు ఇచ్చి జగన్ స్థాయి ఏంటో చెప్పేశారని, ఇప్పుడు భయపెట్టే స్థాయి పోయిందన్నారు. అయినా కూడా "2029లో వస్తే రప్పా.. రప్పా చేస్తాం"టూ బీరాలు పోతున్నారని ఎద్దేవా చేశారు. ఏ కేసులో శిక్ష పడినా ఆయన రాజకీయ భవిష్యత్తు అంతం అవుతుందని, 2029లో అధికారంలోకి రావడం అటుంచితే, కనీసం కడపలో కూడా గెలవలేరని హెచ్చరించారు. ఇందిరా గాంధీ వంటి పెద్ద నాయకురాలు కూడా ఒక సందర్భంలో కోర్టుకు హాజరు కావాల్సి వచ్చినా ఎటువంటి ఆర్భాటం లేకుండా న్యాయవ్యవస్థకు గౌరవం ఇచ్చి హాజరయ్యారు. జగన్ కంటే ఎంతో పెద్ద మేధావులు, రాజకీయ నాయకులు కూడా కోర్టును గౌరవించినప్పుడు, జగన్మోహన్ రెడ్డికి విపరీతమైన ఉన్మాదం దేనికని ప్రశ్నించారు. కేజ్రీవాల్ సైతం కోర్టుకు హాజరైనప్పుడు నిరాడంబరంగానే వ్యవహరించారని, జగన్ లాగా బల ప్రదర్శన చేయలేదని అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్.. జగన్ కంటే మేధావి, ఎక్కువ చదువుకున్న వ్యక్తి అయినప్పటికీ కోర్టు ముందు జగన్మోహన్ రెడ్డి చూపించినంత విపరీతమైన ఉన్మాదం లేదా ఆర్భాటం చూపించలేదని అశోక్‌బాబు అన్నారు.

**జనం అమాయకులు కారు..**

జగన్మోహన్ రెడ్డి ఉన్మాదం, క్రూరత్వం తీవ్రంగా ఉన్నాయని విమర్శిస్తూ... తల్లిని, సొంత చెల్లెలిని కూడా ఇంట్లో నుంచి, పార్టీ గౌరవ అధ్యక్ష పదవి నుంచి బయటకు పంపిన వ్యక్తి కుటుంబాన్నే సరిగ్గా చూడనివాడు, రాష్ట్రానికి ఏం చేస్తాడని ప్రశ్నించారు.



వివేకానంద రెడ్డి హత్య కేసులో తొలుత చంద్రబాబు నాయుడుపై ఆరోపణలు చేసినా, ఇప్పుడు సీబీఐ సాక్ష్యాలు జగన్మోహన్ రెడ్డి వైపు, అతని భార్య వైపు చూపిస్తున్నాయని, అవినాష్ రెడ్డిని ఎందుకు రక్షిస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి చేసే ఈ ఉన్మాద చర్యల వల్ల న్యాయం మారదు, సాక్ష్యం మారదు, శిక్ష మారదు. ప్రజల్లో ఆయన మరింత దిగజారడం తప్ప ఏమీ జరగదని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి హైదరాబాద్‌లో కోర్టుకు హాజరైనప్పుడు చూపించిన భారీ హడావుడి, బల ప్రదర్శన 'రప్పా రప్పా' అని ప్రదర్శించుకోవడానికి చేసిన ప్రయత్నంలా ఉంది. హైదరాబాద్‌లో కోర్టుకి వెళ్తే రప్పా రప్పా అంటూ ఉన్మాదం చూపించుకోవాల్సిన అవసరమేమిటని విమర్శించారు. ఏ ప్రదేశంలో, ఏ సందర్భంలో బల ప్రదర్శన చేయాలో తెలియనంతగా కనీస స్పృహ లేకుండా జగన్ ఉన్మాదంలో ఉన్నారు. ఆయన వెనక కూలి జనాన్ని తెచ్చుకొని బల ప్రదర్శన చేసినంత మాత్రాన ఆంధ్రప్రదేశ్ ప్రజలు అమాయకులు కారని, ఎన్నికల సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులకు కూడా హెచ్చరిస్తూ.. ఈ ఉన్మాదిని నమ్ముకొని నియమ, నిబంధనలు పాటించకుండా మాట్లాడే వారికి కూడా అదే పరిస్థితి వస్తుందని, నష్టపోయేది కేడర్ తప్ప జగన్ కాదని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని, ఆర్థిక విధ్వంసం నుంచి బయటపడేందుకు కష్టపడుతోందని తెలిపారు. న్యాయవ్యవస్థ కూడా ఇలాంటి బల ప్రదర్శనల మీద పునఃపరిశీలన చేయాలని కోరుతూ జగన్మోహన్ రెడ్డి చర్యలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అశోక్‌బాబు స్పష్టం చేశారు.

## శాప్ కార్యాలయానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**- క్రీడాభివృద్ధిపై ఎండీతో పలు అంశాలపై చర్చ**

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) కార్యాలయాన్ని సందర్శించారు. శాప్ ఎండీ భరణితో సమావేశమై క్రీడాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై మంత్రి చర్చించారు. క్రీడాకారులకు సౌకర్యాల అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహంపై విస్తృతంగా చర్చించారు.




# వ్యవసాయానికి మహర్దశ



- **రైతన్నా.. మీ కోసం- పంచ సూత్రాలతో రైతు జీవితానికి కొత్త దిశ**
- **24 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం**
- **లాభసాటి సాగు కోసం సీఎం చంద్రబాబు విప్లవాత్మక మార్పులు**
- **రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

అమరావతి (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతుల జీవితాలకు కొత్త దిశనిచ్చేందుకు రూపొందించిన వినూత్న కార్యక్రమమే "రైతన్నా.. మీకోసం".. అని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని రైతుల ప్రయోజనం కోసం ఈ నెల 24 నుంచి ఈ రైతు సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుండటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వ్యవసాయాన్ని శాశ్వతంగా లాభసాటిగా మార్చడం, అందులో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, గతంలో ఇజ్రాయిల్ టెక్నాలజీని తీసుకొచ్చి ఉత్పాదకతలో గణనీయమైన ప్రగతి సాధించారన్నారు. ఈ లక్ష్యంతోనే, వ్యవసాయాన్ని లాభసాటిగా, గౌరవప్రదమైన వృత్తిగా మార్చడానికి ఈ నెల 24 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా "రైతన్నా.. మీకోసం" అనే మహా కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రతి రైతుకు వ్యవసాయం పట్ల స్పష్టమైన అవగాహన కల్పించడం, ప్రభుత్వ సహాయ సహకారాలు అందించడం, తద్వారా రైతు రాజు కావాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

**రైతు ద్రోహి జగన్ రెడ్డి**

గత జగన్ రెడ్డి ప్రభుత్వం అడుగడుగునా రైతును దగా చేసింది. విత్తనం నుంచి విక్రయం వరకు, పంట వేసినప్పటి నుంచి కోసే వరకు అన్ని అంశాలలో మోసం, బాధ్యతారాహిత్యం తప్ప ఏమీ లేదు. జగన్ పాలనలో వ్యవసాయం అంటేనే భయం వేసే పరిస్థితులు కల్పించారు. కనీసం అమ్ముకున్న పంటకు డబ్బులు కూడా చెల్లించలేని దుస్థితి ఉండేది. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, రైతు ద్రోహి జగన్ రెడ్డి ఎగనామం పెట్టిన రూ. 1,674 కోట్ల ధాన్యం బకాయిలను వెంటనే చెల్లించింది. జగన్ వస్తే వరదలు, కరువులు తప్ప రైతుకు కనీసం ఇన్‌పుట్ సబ్సిడీ కూడా దక్కలేదు. నీటిని అదుపు చేసే డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్ లాంటివి అటకెక్కించారు. రైతాంగాన్ని అయోమయ పరిస్థితిలో ఉంచిన రైతు ద్రోహి జగన్ రెడ్డి అని శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు.

**వ్యవసాయంలో నవశకం: చంద్రబాబు 'పంచ సూత్రాలు'**

ఈ అయోమయాన్ని తొలగించి, రైతులను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి, వ్యవసాయ సంక్షోభాలకు శాశ్వత పరిష్కారాలు చూపడానికి సీఎం చంద్రబాబు మార్గదర్శకాల మేరకు పంచ సూత్రాలను రూపొందించాం. ఈ సూత్రాలు రైతులకు సొంత కాళ్లపై నిలబడే ఆత్మవిశ్వాసాన్ని ఇస్తాయి

1. నీటి భద్రత: ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడం, బోర్ల ద్వారా అట్టడుగున ఉన్న నీటిని రైతుకు అందించడం. బిందు సేద్యం, నీటి ఆదా పద్ధతులతో రైతు ఖర్చు తగ్గి, పంట దిగుబడి పెరిగే విధంగా తోడ్పాటునందించడం. 90 శాతం సబ్సిడీతో డ్రిప్, మైక్రో ఇరిగేషన్‌కు పూర్తి ప్రోత్సాహం ఇస్తున్నాం.
2. డిమాండ్ ఆధారిత పంటలు: నేను వరి మాత్రమే పండిస్తాను, అదే తినండి.. అనే పాత ధోరణి ఇక చెల్లదు. మారుతున్న ఆహారపు అలవాట్లకు (రసాలు, ఆకుకూరలు, కూరగాయలు, నాన్-వెజ్) అనుగుణంగా, మార్కెట్‌లో గిరాకీ (డిమాండ్) ఉన్న పంటల సాగుపై అవగాహన కల్పిస్తాం. పూర్తి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వల్లే డిమాండ్, ఎక్కువ రేటు వస్తాయి. ఖర్చు తక్కువ, లాభం రెట్టింపు
3. అగ్రిటెక్ వినియోగం: వ్యవసాయంలో టెక్నాలజీ, డ్రోన్లు, ఆధునిక యంత్రాలను తీసుకురావడం సీఎం చంద్రబాబు ఘనత. భూసార పరీక్షలు చేసి, శాస్త్రీయ సాగుకు మార్గనిర్దేశం చేస్తాం. రైతు కష్టం తగ్గి, పంట నాణ్యత పెరిగి, లాభాలు గణనీయంగా పెరుగుతాయి.
4. ఫుడ్ ప్రాసెసింగ్ : మామిడిని పల్ప్‌గా, మిర్చిని పొడిగా, పత్తిని దారంగా మార్చడం ద్వారా పంటకు అదనపు విలువ జోడించడం. ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో రైతుకే రెట్టింపు లాభం దక్కుతుంది. పంట నష్టం తగ్గి, స్థిరమైన ఆదాయం పెరుగుతుంది.
5. ప్రభుత్వ మద్దతు: రైతులకు ఎంఎస్‌పీని ప్రకటించిన పంటలను కొనుగోలు చేస్తాం. మార్కెట్‌లో సంక్షోభం వస్తే ప్రభుత్వం ధర నిర్ణయించి అండగా ఉంటుంది. ఇప్పటికే అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కింద 46.85 లక్షల మంది రైతులకు రూ. 6,310 కోట్లు జమ చేశాం. పెట్టుబడి భారం తగ్గి, రైతు ఆత్మవిశ్వాసం పెంచడమే ఈ సూత్రాల ముఖ్య ఉద్దేశ్యం.

నవంబర్ 24 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా "రైతన్నా.. మీకోసం" మహా కార్యక్రమం జరుగుతుంది. డిసెంబర్ 3న రైతు సేవా కేంద్రాల్లో ప్రత్యేక వర్క్‌షాప్‌లు ఉంటాయి. ఇది కేవలం కార్యక్రమం కాదు... రైతు జీవితంలో విప్లవం. రైతన్నా, ముందుకు రా... లాభాలు సంపాదించు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం స్వర్ణయుగంలోకి అడుగుపెడుతోందని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# గంగపుత్రుల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

- మత్స్యకారులు-ఆక్వా రైతులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక
- ఆధునిక సాంకేతిక ప్రోత్సాహంతో మత్స్య ఉత్పత్తి పెంపు కూటమి ప్రభుత్వ లక్ష్యం
- స్థిరత్వం, సమతుల్యత, నాణ్యతతో నీలి విప్లవం
- అంతర్జాతీయ పోటీకి ఆక్వా రంగాన్ని సిద్ధం చేసే ప్రణాళికలు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఉద్ఘాటన
- ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



అమరావతి (చైతన్యరథం): మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, గంగపుత్రుల జీవనోపాధి, వారి కుటుంబాల భద్రత కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఉద్ఘాటించారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా గంగపుత్రులందరికీ మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సముద్రాలు, నదులు, చెరువులు లాంటి ప్రకృతి సంపదలపై ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్న లక్షలాది కుటుంబాల కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. మత్స్య ఉత్పత్తిని అభివృద్ధి చేయడమే కాక, ఈ రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు, మత్స్యకారుల ఆదాయాన్ని పెంపొందించేందుకు, ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత ఈ మూడు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టే చర్యల ద్వారానే నీలి విప్లవం ఆచరణ సాధ్యమవుతుంది. రాష్ట్రంలో ఆక్వా రంగం మరింత పురోగమించేలా, అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మాట నిలబెట్టుకుని, వేట నిషేధకాలంలో గత ప్రభుత్వం ఇచ్చిన రూ.10,000 భృతిని కూటమి ప్రభుత్వం రూ.20,000కు పెంచినట్లు తెలిపారు. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా ఈ మొత్తం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశాం. రాష్ట్రవ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు మొత్తం రూ.259 కోట్ల ఆర్థిక లాభం కల్పించామని పేర్కొన్నారు. కేవలం వేట నిషేధ కాలంలో ఆర్థిక సాయం ఇవ్వడం మాత్రమే కాకుండా, వలసలు వెళ్లే మత్స్యకారులకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. దీర్ఘ తీరరేఖ కలిగిన రాష్ట్రం కావడంతో తీరం అభివృద్ధి ద్వారా మత్స్యకార కుటుంబాలకు స్థిరమైన ఆర్థిక భద్రత కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు.

**మత్స్య సంపద ఉత్పత్తిలో అగ్రస్థానంలో..**

ఎన్డీయే ప్రభుత్వ హయాంలో మత్స్య పరిశ్రమ సమగ్ర అభివృద్ధే లక్ష్యమని, కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ఆక్వా రంగానికి ఊతమిచ్చే విధంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఆక్వా రైతులకు విద్యుత్ టారిఫ్ తగ్గించి, ఆ రంగం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తున్నామని వెల్లడించారు. తీవ్ర తుఫానులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో మత్స్యకారుల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం ముందస్తు చర్యలు, హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేసినట్లు తెలిపారు. మత్స్య సంపద ఉత్పత్తిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలబడటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఇందుకు అనుగుణంగా వ్యాపార అవకాశాల వృద్ధికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామని, తీర ప్రాంత ప్రజలు తమ పరిధిలో వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యంపై శ్రద్ధవహించి, సామాజిక ఆర్థిక రంగాలలో ఉన్నతి సాధించాలని కోరారు. సముద్రమే జీవనోపాధిగా చేసుకున్న గంగపుత్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి అభివృద్ధి, భద్రత, ఆత్మగౌరవం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలు అని మంత్రి అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు.

# పేద విద్యార్థి వైద్యచికిత్సకు రూ.10 లక్షల సాయం

- సీఎం చంద్రబాబుకి మంత్రి డా.స్వామి కృతజ్ఞతలు
- అనారోగ్యంతో బాధపడుతున్న అంబేద్కర్ గురుకుల విద్యార్థి
- చికిత్సకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం



అమరావతి (చైతన్యరథం): అనారోగ్యంతో బాధపడుతున్న డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.10 లక్షలు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా కొల్లివలస డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి బోనెల చరణ్ గత కొద్ది రోజులుగా జీబీ సిండ్రోమ్ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మంత్రి డా. స్వామి అధికారులతో మాట్లాడి మొదట విద్యార్థిని విశాఖ కేజీహెచ్‌లో చేర్పించారు, అనంతరం మెరుగైన వైద్యం కోసం విశాఖలోని మెడికవర్ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయిస్తున్నారు.

ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడి వైద్యానికి అవసరమైన రూ.10 లక్షలు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంత్రి శుక్రవారం మంజూరు చేయించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకి మంత్రి డా.స్వామి కృతజ్ఞతలు తెలిపారు. పేదింటి విద్యార్థి ప్రాణాలు కాపాడిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు. పేద విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారనేదానికి ఇదే నిదర్శనం. ఇప్పటి వరకు అనారోగ్యానికి గురైన సుమారు 37 మంది అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ప్రత్యేక చొరవతో ఉచిత వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడినట్టు మంత్రి డా.స్వామి తెలిపారు.

# రాజధాని రైతులకు.. ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా నెరవేరుస్తాం

- ఏ సమస్య ఉన్నా సీఆర్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటాం
- మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి
- లంక భూములకు ఎన్జీటీ అనుమతులు ఇవ్వాలి
- మంత్రి నారాయణ స్పష్టీకరణ




అమరావతి (చైతన్యరథం): రాజధాని రైతుల్లో ఎవరికీ అన్యాయం జరగదని, అందరి సమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. రాజధాని పరిధిలోని వెంకటపాలెం, ఉద్దండరాయునిపాలెంలో శుక్రవారం మంత్రి నారాయణ పర్యటించారు. అంగన్వాడీ, హెల్త్ సెంటర్ల భవనాల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన హామీలన్నీ 100% నెరవేరుస్తామని పునరుద్ఘాటించారు. రైతులతో ఎవరు అవహేళనగా మాట్లాడలేదని, రైతులకు ఏ సమస్య ఉన్నా రాజధాని లోని సీఆర్డీఏ కార్యాలయంలో ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు. అమరావతిలో సిటీస్ ప్రాజెక్ట్ ద్వారా చేపట్టిన హెల్త్ సెంటర్స్, అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్స్‌ను పరిశీలించారు.. నిర్మాణం జరుగుతున్న 15 అంగన్వాడీ భవనాలు,14 పీహెచ్సీ భవనాలు, 14 స్కూల్, ఒక మల్టీ పర్పస్ స్మశాన వాటిక నిర్మాణం, మౌలిక సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

వీటి ద్వారా రాజధాని గ్రామాలలో నాణ్యమైన విద్య వైద్య సదుపాయాలు అందుతాయన్నారు. వీలైనంత త్వరగా మిగిలిన పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామ కంఠాలు, జరీబు భూములు జరీబు, లంక భూముల సమస్యలపై ప్రతిరోజు అధికారులతో చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. లంక భూములకు ఎన్జీటీ అనుమతులు ఇవ్వడం లేదని, ఒకరిద్దరు రైతులు తమకు కోరుకున్న చోట ప్లాట్లు కావాలని డిమాండ్ చేస్తున్నారని మంత్రి నారాయణ తెలిపారు.

రాజధాని రైతులకు ఇచ్చిన ప్లాట్లల్లో మౌలిక సదుపాయాల పనులు వేగంగా జరుగుతున్నాయని, రాజధానిలో మొత్తం 29,421 మంది రైతులకు 61,433 ప్లాట్ల రిజిస్ట్రేషన్లు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇంకా కేవలం 2,270 మంది రైతులకు 7,988 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, ప్రతిరోజు 30 నుంచి 40 రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయని వివరించారు.

గత 21 రోజుల్లో 231 మందికి 443 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తి చేసామని తెలిపారు. మొత్తం 30,635 మంది రైతులలో 29,644 మందికి ప్లాట్లు కేటాయింపు పూర్తయిందని తెలిపారు. ఇంకా 991 మంది రైతులకు మాత్రమే ప్లాట్లు కేటాయించాల్సి ఉందని వివరించారు. కోర్టు కేసులు, కుటుంబ తగాదాలు కారణంగా ప్లాట్ల కేటాయింపులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఒకరిద్దరు రైతులు అనవసరంగా సోషల్ మీడియాలో రకరకాల పోస్ట్ పెడుతున్నారని, రైతుల ఎవరికీ అన్యాయం జరగదని, రైతులకు ఏ సమస్య ఉన్న పరిష్కారం చూపిస్తామన్నారు. మూడు సంవత్సరాల రాజధాని పూర్తి చేసి తీరుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# చిన్నారి గుండె చికిత్సకు స్పీకర్ అయ్యన్న సాయం

నర్సీపట్నం (చైతన్యరథం): గుండె సంబంధిత సమస్యతో బాధపడుతోన్న నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారి శస్త్రచికిత్సకు సాయం అందించి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆ కుటుంబానికి అండగా నిలిచారు.

అనకాపల్లి జిల్లాలోని గొలుగొండ మండలం చీడుగుమ్మల గ్రామానికి చెందిన 11 ఏళ్ల చిన్నారి షేక్ వహీదా బేగం గుండె సంబంధిత సమస్యతో బాధపడుతోంది. ఆమె గుండెలో రంధ్రం ఉండటం వల్ల ఆపరేషన్‌కు సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చవుతుందని విశాఖలోని ఓ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. అంత మొత్తం భరించే స్థోమత లేకపోవడంతో.. స్థానిక నాయకులు కామిరెడ్డి గోవిందు, షేక్ అజీన్ ఈ విషయాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు.. ఆయన సతీమణి, కౌన్సిలర్ పద్మావతి దృష్టికి తీసుకెళ్లారు.

విషయం తెలిసిన వెంటనే అయ్యన్న స్పందించారు. చిన్నారి వహీదాను తక్షణమే చికిత్స నిమిత్తం తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయానికి పంపించారు. అక్కడి వైద్యులతో స్వయంగా ఫోన్లో మాట్లాడారు. చిన్నారి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉచితంగా ఆపరేషన్ చేయించేలా చర్యలు తీసుకున్నారు. ఇటీవల శస్త్రచికిత్స విజయవంతం కావడంతో వహీదాను క్షేమంగా ఇంటికి పంపించారు. చిన్నారి ఆపరేషన్ విజయవంతమైన సందర్భంగా శుక్రవారం కామిరెడ్డి గోవిందు ఇతర గ్రామ నాయకులతో కలిసి షేక్ వహీదా, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కామిరెడ్డి గోవిందు, ఇతర స్థానిక నాయకులు అయ్యన్న, ఆయన సతీమణి పద్మావతికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంత పెద్ద సాయం చేసి బిడ్డకు ప్రాణం పోసి, క్షేమంగా ఇంటికి తీసుకువచ్చినందుకు వారికి రుణపడి ఉంటామని చిన్నారి కుటుంబసభ్యులు పేర్కొన్నారు.

## .శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి



తిరుమల (చైతన్యరథం): తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని శుక్రవారం ఉదయం భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము దర్శించుకున్నారు. ముందుగా పద్మావతి విశ్రాంతి భవనం నుండి బయలు దేరిన ఆమె తిరుమల క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ శ్రీ భూ వరహస్వామివారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి శ్రీవారి ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతిని టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరించిన అనంతరం రాష్ట్రపతి శ్రీవారిని దర్శించుకున్నారు. రాష్ట్రపతి వెంట రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉన్నారు.

అనంతరం రంగనాయకుల మండపంలో రాష్ట్రపతికి వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి చిత్ర పటాన్ని, తీర్థప్రసాదాలను, టీటీడీ 2026 క్యాలెండర్, డైరీలను రాష్ట్రపతికి ఛైర్మన్, ఈవో అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జానకి దేవి, భాను ప్రకాష్ రెడ్డి, సీవీఎస్వో మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలుగా డ్వాక్రా మహిళలు

**- సకాలంలో బ్యాంకు రుణాలు అందించాలి**

**- మార్చిలోగా లక్ష్యాలను అందుకోవాలి**

**- అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశం**

**- సెర్ప్ పని తీరుపై మంత్రి సమీక్షా సమావేశం**




అమరావతి (చైతన్యరథం): స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని, వారికి అవసరమైన బ్యాంకు రుణాలను సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం విజయవాడ సెర్ప్ (గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ) కేంద్ర కార్యాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్‌ల ఏర్పాటుపై అధికారులతో మంత్రి చర్చించారు. రైతుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు వాసన్ సంస్థ ద్వారా అందిస్తున్న సేవలపై సమీక్షించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష మంది స్వయం సహాయక సంఘ సభ్యులను మహిళా వ్యవస్థాపకులుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, కొత్త సంస్థల ఏర్పాటుపై అధికారులతో మంత్రి చర్చించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ. 578.08 కోట్లతో, 39 వేల 371 మంది మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు వ్యాపార సేవా, పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేయగా, మిగిలిన లక్ష్యాలను వచ్చే ఏడాది మార్చి లోగా సాధించాలని అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిశా నిర్దేశం చేశారు.

**మార్చిలోగా రూ. 32 వేల కోట్ల రుణాలు**

బ్యాంకుల ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.16,846 కోట్ల రుణాలు ఇవ్వగా, వచ్చే మార్చిలోగా రూ. 32 వేల 322 కోట్ల రుణాలు స్వయం సహాయక సంఘాలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెర్ప్ ద్వారా 520 ఎఫ్పీవో (రైతు ఉత్పత్తిదారుల సంఘాలు)లు ఏర్పాటు చేయగా, హైఫర్ ఇంటర్నేషనల్, వాసన్, కాల్గుడి, బ్రెడ్స్ సంస్థల సహకారంతో రైతు ఉత్పత్తి సంస్థలను బలోపేతం చేసి, రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు అందించి, రైతులు పండించిన పంటలను, ఎఫ్పీఓ ద్వారా సేకరించి, పంటలను ప్రాసెస్ చేసి, బహిరంగ మార్కెట్ లో విక్రయించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆదాయం పెంచే విధంగా పని చేయాలని సూచించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.175 కోట్ల సామాజిక పెట్టుబడి నిధి రుణాలను స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు మంజూరు చేశామన్నారు. సామాజిక పెట్టుబడి నిధి రుణాలు మంజూరు, తిరిగి చెల్లింపు సహా అన్ని వివరాలను ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా చేపట్టినందుకు అధికారులను మంత్రి అభినందించారు. స్వయం సహాయక సంఘ మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్లుగా తయారు చేయడానికి విశాఖపట్నంలోని ఐఐఎంను ఇన్క్యుబేషన్ సెంటర్ గా భారత ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో, 150 మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు, శాఖా పరంగా అవసరమైన చర్యలను చేపట్టాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ, డిప్యూటి సీఈఓ శ్రీరాముల నాయుడు, స్త్రీనిధి ఎండీ హరిప్రసాద్, తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మత్స్యకారుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి

**- చేపల పెంపంకంతో జీవనోపాధి పెంచుతున్నాం**

**- గంగపుత్రులకు అండగా నిలిచింది టీడీపీనే**

**- వేట నిషేద సమయంలో రూ.20 వేలు భృతి, సబ్సిడీపై వలలు, మోటార్ బోట్లు అందజేస్తున్నాం**

**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**




ఒంగోలు/తూర్పు నాయుడు పాలెం (చైతన్యరథం): మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెం, మల్లవరప్పాడు చెరువుల్లో మంత్రి డా. స్వామి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి డా.స్వామి మాట్లాడుతూ....జిల్లాలోని అన్ని రిజర్వాయర్లు, ట్యాంకులు, చెరువుల్లో 7లక్షల చేపపిల్లలను వదలనున్నట్లు చెప్పారు. ఈ ఏడాది మంచి వర్షాలు కురవటంతో రిజర్వాయర్లు, ట్యాంకుల్లో పూర్తి స్థాయిలో నీరు చేరిందన్నారు. చేప పిల్లల పెంపకం వల్ల మత్స్యకార సొసైటీలకు, గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరడంతో పాటు మత్స్యకారుల జీవనోపాధి పెరుగుతుందన్నారు. సబ్సిడీతో వలలు, మోటార్ బోట్లు అందజేయడంతో పాటు మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం వేట నిషేధ భృతిని 20వేల రూపాయలకు పెంచి అందిస్తోందన్నారు. వేటకు వెళ్లే మత్స్యకారులకు బీమా సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు. తుపాను సమయంలో మత్స్యకారులకు భృతి, నిత్యావసర సరుకులు పంపిణీతో పాటు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని మంత్రి డా.స్వామి తెలిపారు.

అనంతరం జిల్లా కేంద్ర ఒంగోలులోని ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో జరిగిన ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో కలసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మత్స్య ఆదాయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.5 చొప్పున విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా ఉప్పాడలో మత్స్యకారుల ఆందోళనను పరిగణలోకి తీసుకుని వారి భూములను వెనక్కి ఇచ్చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. మత్స్యకార సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఏడుగురు మత్స్యకారుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల విలువైన బ్యాంకు చెక్కును ఈ కార్యక్రమంలో అందించారు. పదిమంది మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు, ఐదుగురికి జీపీఎస్ సెట్లు, ఇద్దరికి పడవలు, ఇంజిన్లు, వలలను మంత్రి డా. స్వామి అందజేశారు.

# చిన్నారుల కోసం కొత్తగా 15 న్యూట్రిషన్ కేంద్రాలు

**- ఇందులో 11 గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో ఏర్పాటు**

**- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని ముఖ్యమైన 15 ప్రభుత్వాసుపత్రుల్లో త్వరలో 'న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్స్' (ఎన్ఆర్సీ) ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా ఐదేళ్లలోపు వయస్సు కలిగిన చిన్నారులకు సేవలందుతాయన్నారు. వీటిల్లో 11 గిరిజన ప్రాంతాల్లో వస్తాయని పేర్కొన్నారు. వీటన్నిటిలో కలిపి 115 పడకలు చిన్నారులకు అందుబాటులోకి రానున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో 21 ఎన్ఆర్సీలు ఉండగా... వీటిల్లో 340 పడకలు ఉన్నాయని తెలిపారు.

**2 వారాలపాటు వైద్యంతోపాటు సమాంతరంగా పౌష్టికాహారం**

ఆశా, ఏఎన్ఎంల నుంచి అందే సమాచారంతో పీహెచ్సీ వైద్యులు పరీక్షలు చేసిన అనంతరం సదరు చిన్నారులను సమీపంలోని ఎన్ఆర్సీలకు పంపుతారు. ఈ కేంద్రాల్లో చిన్నారులు ఎత్తుకు తగ్గ బరువు ఉన్నారా.. లేదా అని పరిశీలించి చికిత్స ఇస్తారు. ఈ కేంద్రాల్లోనే ఉండే న్యూట్రిషన్ కౌన్సిలర్లు చిన్నారులకు ఎలాంటి ఆహారం (ఫీడింగ్) ఇవ్వాలన్న దానిపై చేసిన సిఫారసులను అనుసరించి దానిని సిబ్బంది సమకూరుస్తారు. ఇలా 2 వారాలపాటు వైద్యంతోపాటు సమాంతరంగా పౌష్టికాహారం (ప్రొటీన్ రిచ్ ఫుడ్) చిన్నారులకు అందిస్తారు.

**10 పడకలతో కొత్తగా వార్డులొచ్చే ఆసుపత్రులు**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు ఏరియా ఆసుపత్రి, ముంచింగిపట్టు, చింతపల్లి సీహెచ్సీల్లో వచ్చే ఈ సెంటర్లలో 10 చొప్పున పడకలు ఉంటాయి. అనకాపల్లి జిల్లా అసుపత్రి, బాపట్ల, పల్నాడు ఏరియా ఆసుపత్రులు, పల్నాడు జిల్లా నరసరావుపేట ఏరియా ఆసుపత్రి, నంద్యాల జిల్లా నంద్యాల బోధనాసుపత్రి, సున్నిపెంట ఏరియా ఆసుపత్రిలో వచ్చే కేంద్రాల్లో 10 చొప్పున పడకలు ఉంటాయి. ఈ పడకల కోసం ప్రతి ఆసుపత్రిలో ప్రత్యేకంగా వార్డులు ఏర్పడతాయి.

**5 పడకల ఆసుపత్రులు**

పార్వతీపురం జిల్లా సాలూరు, పాలకొండ ఏరియా ఆసుపత్రులు, భద్రగిరి, కురుపాం, చిన్నమరంగి సీహెచ్సీల్లో, అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల ఏరియా ఆసుపత్రి, రామవరం సీహెచ్సీల్లో ఉన్న పడకలకు అదనంగా ఐదు చొప్పున ఈ సెంటర్ల కింద రానున్నాయి. 13 బోధనాసుపత్రుల్లో 20 చొప్పున, 8 జిల్లా, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పది చొప్పున పడకలు ఉన్నాయి. వీటి ద్వారా చిన్నారులు ప్రయోజనం పొందుతున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఈ కేంద్రాల కార్యకలాపాలు కొనసాగుతాయని శుక్రవారం ఒక ప్రకటనలో మంత్రి సత్యకుమార్ తెలిపారు.

# సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తాం

## ●రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం వ్యవసాయాధారిత జిల్లా అని, ఇక్కడ వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉన్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన జిల్లా సమీక్షా సమావేశం అనంతరం మంత్రి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో పండిన వరి పంటలో చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులు ఖాతాల్లో నగదు జమ చేసిందుకు 48 గంటలు సమయం నిర్ణయించినప్పటికీ, శాఖాధికారుల చొరవతో కేవలం ఎనిమిది గంటల్లోగా రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతున్న సంగతిని మంత్రి గుర్తుచేస్తారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ధాన్యం రంగుమారిన, చిన్న ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు అధికారులకు జారీచేసామని అన్నారు. మొంథా తుఫాను, అంతకుముందు వచ్చిన తుఫానుల వలన నష్టపోయిన రైతుల వివరాలు సేకరించామని, వ్యవసాయ, ఉద్యానవన పంటలతో పాటు పశునష్టాన్ని గుర్తించి వారికి ఇన్‌పుట్ సబ్సిడి కింద నష్టపరిహారాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

### ప్రత్తి రైతులకు న్యాయం చేస్తాం

ఈ ప్రాంతంలో పత్తి దిగుబడి అధికంగా ఉందని, ఇప్పటికే భామిని, సాలూరు ప్రాంతాల్లో పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, కొమరాడలో కూడా పత్తి కొనుగోలు కేంద్రం కావాలని రైతులు కోరుతున్నారని, దానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఏడాదిలో కురిసిన వర్షాలతో పత్తి తడిసి రంగు మారిందని, ప్రభుత్వ నిబంధనలను సడలించి ఆ పత్తిని కొనుగోలు చేసేలా కేంద్ర ప్రభుత్వ కాటన్ సంస్థతో మాట్లాడి పత్తి రైతులకు న్యాయం చేయాలని చూస్తున్నట్లు మంత్రి వివరించారు.

### పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేస్తాం

అన్నదాత సుఖీభవ కింద రూ.7వేలు రెండో విడత విధులు విడుదల చేసామని అన్నారు. ఇనాం భూములున్న రైతులకు జిల్లాలో దాదాపు రూ.8కోట్ల రూపాయిలు మేర అన్నదాత సుఖీభవ నిధులు జమకాలేదని, వారిని గుర్తించి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఖరీఫ్, రబీలో వేయాల్సిన పంటలు, లాభసాటి, వాణిజ్య పంటలపై రైతులకు అవగాహన కల్పించేలా ఐదు రోజుల పాటు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అలాగే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, డ్రోన్స్, వినూత్నమైన కార్యక్రమాలను అమలుచేసి రైతులకు మేలు చేసేలా ప్రధానాంశంగా తీసుకున్నట్లు తెలిపారు. డిసెంబర్ మూడో తేదీన ప్రతి రైతు సేవా కేంద్రం వద్ద సభ పెట్టి రైతులకు అవగాహన కల్పించడమే కాకుండా, రైతుల ఆలోచనను కూడా తీసుకోనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. పాడి పరిశ్రమకు జిల్లా అనుకూలమని, ఇక్కడ పాడి పరిశ్రమ బాగా అభివృద్ధి చెందిందని అన్నారు. చిత్తూరు జిల్లా మాదిరిగా ఈ జిల్లాలో పాడి ఉత్పత్తి, మాంసం ఉత్పత్తులు పెంచడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

### అన్ని పాఠశాలల్లో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తాం

గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాల్లో సరైన వసతులు లేక ఇటీవల విద్యార్థులు అనారోగ్యం పాలైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రతీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి అవసరమైన టాయిలెట్లను మంజూరు చేసేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. గతంలో 270 మరుగుదొడ్లను మంజురు చేశామని, వాటిలో 170 పూర్తయ్యాయని, ఈ నెలాఖరులోగా మిగిలిన టాయిలెట్లను పూర్తికానున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటి కొరకు 2017లో ఆర్.ఓ ప్లాంట్లను మంజూరు చేసామని, వాటిలో కొన్ని పాడయ్యాని, కొన్ని మరమ్మతులకు గురైయ్యాని అన్నారు. ప్రతీ పాఠశాలలో తాగునీటి ఏర్పాటుకై రూ.5 కోట్లు నిధులను మంజూరు చేసినట్లు మంత్రి స్పష్టం చేసారు. వీలైనంత త్వరగా టెండర్లను పిలిచి అన్ని పాఠశాలల్లో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.

### రహదారులను రెండేళ్లలో పూర్తి చేస్తాం

జిల్లాలో ఆసుపత్రుల నిర్మాణాలన్నీ నిలిచిపోయాయని, ఆయా గుత్తేదారులతో మాట్లాడి మరో రెండు మాసాల్లో అన్ని ఆసుపత్రి నిర్మాణాలు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా కృషిచేస్తున్నట్లు చెప్పారు. మన్యం జిల్లాలో ప్రతీ గ్రామానికి అంబులెన్స్ వెళ్లాలని, ఇందుకు అవసరమైన రహదారులను రెండళ్లలో పూర్తిచేసేలా గతంలో నిర్ణయించుకున్నామని, ఇప్పటికి 100 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించామని, మరో 170 గ్రామాలకు రానున్న ఏడాది కాలంలో అన్ని గ్రామాలకు రహదారులు నిర్మించి డోలీ మోతలు లేకుండా చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, ఎమ్మెల్యేలు బోనెల విజయచంద్ర, నిమ్మక జయకృష్ణ తదితరులు ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రత సమిష్టి బాధ్యత : ఎమ్మెల్యే గొండు శంకర్

## ●శ్రీకాకుళం అలికాంలో నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమం



శ్రీకాకుళం (చైతన్యరథం): పరిసరాల పరిశుభ్రత అనేది సమిష్టి బాధ్యతని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సాధించాలంటే అందరి సహకారం అవసరమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దిష్ట లక్ష్యంతో పనిచేస్తున్నాయని గ్రామాలను కూడా క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు అంతా కలసి పనిచేయాలన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలంలోని అలికాంలో శుక్రవారం నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎండిఓ సర్పంచ్ ,ఉపసర్పంచ్ లు,పంచాయతీ సెక్రెటరీలు,గ్రీన్ అంబాసిడర్లు ఇతరులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గ్రామాలు దేశాభివృద్ధికి పట్టుకొమ్మలన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ముందుగా అక్కడి పరిసరాలన్నీ కూడా పరిశుభ్రంగా,ఆహ్లాదకరంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు. పిల్లలు, పెద్దలు అంతా కూడా ఆరోగ్యకర వాతావరణంలో జీవించాలన్నారు. స్వచ్ఛ భారత్ –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల లక్ష్యాలను ప్రజలు అర్థం చేసుకుని తమ గ్రామాలు, వార్డులు పరిశుభ్రంగా ఉండేందుకు ఎవరికి వారుగా తమ వంతు బాధ్యతగా నడుచుకోవాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు.

# జగ్గంపేట ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన

## ●ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రజా దర్బార్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ (చైతన్యరథం): ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిలుస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు వ్యాఖ్యానించారు. శుక్రవారం జగ్గంపేట క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు హాజరై వినతులు, పిర్యాదులు అందజేశారు. అందరి సమస్యలు ఓపికగా వింటూ ఎమ్మెల్యే వారి వద్ద నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందుంటానన్నారు. ప్రజా దర్బార్ వేదికను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం20 వినతులు ప్రజల నుంచి అందగా పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ... జగ్గంపేట కార్యాలయంలో ప్రతి శుక్రవారం ప్రజ సమస్యలపై ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలందరికీ తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర టీం ద్వారా నియమించి ఎప్పటికప్పుడు జగ్గంపేట నియోజవర్గ సమస్యలు ప్రభుత్వానికి నివేద ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, కన్నబాబు, జనపరెడ్డి బాబు, బుర్రి సత్తిబాబు, నీలం శ్రీను, సుంకవిల్లి రాజు, పాంర్రంకి రాంబాబు, అనుకుల శ్రీకాంత్, చింతల రవికాంత్, కంచుమర్తి రాఘవ, చిట్యాల బాబ్జి, కందుల జమ్మి, మారిశెట్టి రాధా, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి గుండెకు 'ప్రాణం' పోసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం (చైతన్యరథం): గొలుగొండ మండలం, చీడుగుమ్మల గ్రామానికి చెందిన షేక్ వహీదా బేగం (11) గుండె సమస్యతో బాధపడుతోంది. ఆమె గుండెలో రంధ్రం ఉండటం వలన ఆపరేషన్‌కు విశాఖపట్నం ఆస్పత్రిలో సుమారు 5 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేదలైన ఆ కుటుంబానికి అంత స్తోమత లేకపోవడంతో, స్థానిక నాయకులు కామిరెడ్డి గోవిందు, షేక్ అజీన్ ఈ విషయాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకెళ్లారు. కామిరెడ్డి గోవిందు, షేక్ అజీన్ ద్వారా ఈ విషయం స్పీకర్ సతీమణి, కౌన్సిలర్ పద్మావతి దృష్టికి చేరింది. ఆమె వెంటనే ఈ విషయాన్ని స్పీకర్‌కు తెలియజేయడంతో, అయ్యన్నపాత్రుడు వెంటనే స్పందించారు. చిన్నారి వహీదాను తక్షణమే చికిత్స నిమిత్తం తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు పంపించారు. అక్కడి డాక్టర్లతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా ఫోన్‌లో మాట్లాడి, పాపకు ప్రత్యేక శ్రద్ధ (స్పెషల్ కేర్) తీసుకొని ఉచితంగా ఆపరేషన్ చేయించేలా చూశారు. ఆపరేషన్ విజయవంతం కావడంతో, తగిన మందులతో వహీదాను క్షేమంగా ఇంటికి పంపించారు.? చిన్నారి ఆపరేషన్ విజయవంతమైన సందర్భంగా, శుక్రవారం కామిరెడ్డి గోవిందు ఇతర గ్రామ నాయకులతో కలిసి షేక్ వహీదాను, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కామిరెడ్డి గోవిందు మాట్లాడుతూ... స్పీకర్ అయ్యన్నపాత్రుడు తమ దృష్టికి విషయం వచ్చిన వెంటనే స్పందించి, ప్రత్యేక శ్రద్ధతో ఉచితంగా ఆపరేషన్ చేయించినందుకు పద్మావతికి, అయ్యన్నపాత్రుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "ఇంత పెద్ద సాయం చేసి, మా బిడ్డకు ప్రాణం పోసి, క్షేమంగా ఇంటికి తీసుకువచ్చినందుకు స్పీకర్ కుటుంబానికి ఎల్లవేళలా రుణపడి ఉంటాం" అని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏపీలో అల్పపీడనంతో నేడు మోస్తరు వర్షాలు

వాతావరణంలో నెలకొన్న పరిస్థితుల ప్రభావంతో ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శనివారం నాటికి దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి దక్షిణ బంగాళాఖాతం మధ్య ప్రాంతాల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ తర్వాత 48 గంటల్లో పశ్చిమవాయవ్య దిశగా కదులుతూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే అవకాశం ఉందని వివరించారు. దీంతో ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేడు ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పేర్కొన్నారు. వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

# మత్స్యకారుల అభివృద్ధే లక్ష్యం.... గోదావరిలో చేప -రొయ్య పిల్లల విడుదల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): మత్స్యకారుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చేస్తుందని రాజమహేంద్రవరం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి వ్యాఖ్యానించారు. శుక్రవారం ధవళేశ్వరం కంచర్ల ఘాట్ వద్ద ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిలో 50 లక్షల చేపపిల్లలు, 5 లక్షల రొయ్యపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ... భారత దేశంలో చేపల ఉత్పత్తిలో 25.64%, రొయ్యల ఉత్పత్తిలో 75% ఆంధ్రప్రదేశ్ నుండి వస్తున్నదంటే రాష్ట్ర ఆక్వా రంగం ఎంత శక్తివంతంగా ఉందో స్పష్టమవుతోందని తెలిపారు. వ్యవసాయం, ఐటి వంటి రంగాలకు సమాన ప్రాధాన్యంతో ఆక్వా రంగాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, దీని వల్ల రాష్ట్ర జీడీపీ పెరుగడమే కాక ప్రజల ఆర్థికాభివృద్ధి కూడా సాధ్యమవుతుందన్నారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న మార్కెట్ సవాళ్లను తగ్గించేందుకు చేపలకు 20% సైజ్‌కు రూ.530 ధరను నిర్ధారించడం, రొయ్యలకు 20 నుండి 100 కౌంట్ల ధరలు ప్రకటించడం వంటి చర్యలు చేపడుతున్నామని వివరించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో వేటపై ఆధారపడి ఉన్న దాదాపు రెండువేల కుటుంబాల జీవనాధారాన్ని కాపాడేందుకు చేపలు పెరిగే కాలంలో వేట నిషేధాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలియచేశారు. ఈ లోటును భర్తీ చేసేందుకు 80-1000 ఎమ్‌ఎమ్ సైజుల్లో నాణ్యమైన చేపపిల్లలను నదిలో వదలడం ద్వారా వనరులు పెంచడమే కాక 90% సర్వైవల్ రేటు సాధించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొంథా తుఫాన్ వంటి విపత్తుల సమయంలో ఆదాయం కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇళ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం : ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): పేదలందరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్.. ఎమ్మెల్సీ సోము వీర్రాజు... కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. శుక్రవారం ఆనం కళా కేంద్రం నందు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) - 2.0 కింద 409 మంది లబ్ధిదారులకు రూ. 10.22 కోట్ల విలువైన గృహ రుణ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. నగర కమిషనర్ రాహుల్ మీనా సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ 2.0 పథకంలో భాగంగా 409 మంది లబ్ధిదారులకు గృహ రుణ మంజూరు పత్రాలను అందజేయడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో నగరంలో రూ.15 కోట్ల వ్యయంతో 3,097 ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం అరకొరగా రూ. లక్షా 80 వేలు ఇచ్చేదని.. ఇందులో రూ. లక్షా 50 వేలు కేంద్ర సాయం కాగా, రూ. 30 వేలు NREGS నుంచి మ్యాచింగ్ చేసి ఇచ్చేవారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి నుంచి ఇచ్చిన దాఖలాలు లేవని.. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ. 2.50 లక్షల సాయాన్ని అందజేస్తున్నట్లు వివరించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర వాటాగా రూ. లక్ష సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. పునాది స్థాయిలో రూ.60వేలు, రూఫ్ లెవెల్‌లో రూ.60వేలు, స్లాబ్ లెవెల్‌లో మరో రూ.60 వేలు, కంప్లీషన్ స్టేజిలో రూ.70 వేలు విడుదల చేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు లబ్ధిదారులకు ఉచిత ఇసుక పథకం కింద ఒక్కో ఇంటికి సుమారు 20 టన్నుల ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతిఒక్క హామీని ఈ ప్రభుత్వం నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతోందని ఎమ్మెల్యే అన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా శ్రమిస్తా : వెనిగండ్ల రాము

గుడివాడ (చైతన్యరథం): గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శక్తి వంచన లేకుండా శ్రమిస్తానని గుడివాడ ఎమ్మెల్యే రాము వెనిగండ్ల పేర్కొన్నారు. గుడివాడ స్థానిక గౌతులచ్చన్న విగ్రహం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే రాము ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రజల నుంచి 94 అర్జీలను స్వీకరించి...సమస్యలు తెలుసుకున్నారు.ప్రజల నుండి సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాము అందుకున్నారు. ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ మరియు రేషన్ కార్డులు సమస్యలపై అత్యధికంగా అర్జీలు రావడంతో రెవెన్యూ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఇతర సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము అత్యధిక సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు.సాంకేతిక , ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రజాదర్బార్ లో పాల్గొన్న ప్రజలకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ గుడివాడ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



పెనుగంచిప్రోలు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్‌ను నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించడమే ఈ దర్బార్ లక్ష్యమని తాతయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు మండలానికి చెందిన ప్రజల నుండి మొత్తం 112 అర్జీలు అందాయి. ప్రతి ఒక్కరి అర్జీని స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు వంటి అంశాలకు సంబంధించిన అర్జీలు అధికంగా రావడంతో, వెంటనే రెవెన్యూ అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు. ఇతర విభాగాలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు ఇవ్వగా, ఎక్కువశాతం సమస్యలు అక్కడికక్కడే పరిష్కార దిశగా కదిలాయి. ప్రజా సమస్యలను సాంకేతిక, ఆర్థికపరంగా పరిశీలించి వేగంగా పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే తాతయ్య భరోసా ఇచ్చారు.

# మెరుపు వేగంతో స్పందించి ప్రాణాలు కాపాడిన 108 అంబులెన్స్

## ●ఇనుప సువ్వను తొలగించి రక్షించిన 108 సిబ్బంది



తిరుపతి (చైతన్యరథం): దుర్ఘటనల సమయంలో నిమిషాల వ్యవధిలో తీసుకున్న నిర్ణయాలు ఒక ప్రాణాన్ని ఎలా తిరిగి జీవితం వైపు నడిపిస్తాయో తిరుపతిలో చోటుచేసుకున్న సంఘటన మరోసారి నిరూపించింది. రెండు మీటర్ల పొడవైన ఇనుప సువ్వ ఛాతీ గుండా గుండె, ఊపిరితిత్తులను చీల్చుకుంటూ దూసుకెళ్లిన అత్యంత ప్రమాదకర పరిస్థితిలో ఉన్న వ్యక్తిని 108 అంబులెన్స్ సిబ్బంది ప్రాణాలతో బయటపెట్టారు. మెరుపు వేగంతో స్పందించడంతో పాటు ఘటనా స్థలంలోనే రక్షణ చర్యలు చేపట్టి అమూల్యమైన జీవాన్ని కాపాడారు.

అనంతపురం జిల్లాకు చెందిన శేఖ్వాలి (44) నవంబర్ 9న నగరి-పుత్తూరు మధ్య ద్విచక్రవాహనంతో ప్రయాణిస్తుండగా వెనుక, ముందు ఉన్న బస్సులను తప్పించే ప్రయత్నంలో నియంత్రణ కోల్పోయాడు. రోడ్డు పక్కనున్న స్తంభం బ్లాక్ మీద పడిపోవడంతో అక్కడి నుండి పైకి లేచిన ఇనుప రాడ్ అతని ఛాతీని చీల్చుకుంటూ లోపలి ప్రధాన అవయవాల వరకు వెళ్లింది. గుండెను, రెండు ఊపిరితిత్తులను దాటి ఛాతీ మరో వైపుకు పొడుచుకొచ్చిన సువ్వతో రక్తపోటు వేగంగా పడిపోవడంతో శేఖ్వాలి ప్రాణాలు క్షణంలో క్షీణిస్తున్నాయి.

ఈ సమాచారం అందిన వెంటనే 108 అంబులెన్స్ అత్యవసర సిబ్బంది అక్కడికి పరుగెత్తి చేరుకున్నారు. రోగిని కదిలిస్తే మరింత అంతర్గత రక్తస్రావం జరిగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, ముందుగా పరిస్థితిని అంచనా వేసి, బయటకు కనిపిస్తున్న ఇనుప రాడ్ భాగాన్ని కట్ చేసి ఆయనను అత్యవసర స్థితిలో తిరుపతి రుయా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించకపోతే రోగి ఆసుపత్రికి చేరేలోపే మరణించే ప్రమాదం ఉందని వైద్యులు వ్యాఖ్యానించారు.

ఆసుపత్రికి చేరిన వెంటనే రుయా వైద్యులు మూడు గంటలపాటు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించి ఇనుప సువ్వను జాగ్రత్తగా తొలగించారు. శస్త్రచికిత్స తర్వాత పూర్తిగా కోలుకొని గురువారం డిశ్చార్జ్ అయ్యారు. డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బందితో పాటు 108 అత్యవసర సేవా సిబ్బంది కీలక పాత్ర పోషించారని, వారి వేగవంతమైన చర్యలేవీ లేకపోతే ఈ అద్భుతం అసాధ్యమయ్యేదని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ సంఘటన అత్యవసర వైద్య సేవల విలువను మళ్లీ రుజువు చేసింది.

# ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

## ●ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి అర్జీలను (పీజేఆర్ఎస్) స్వీకరించారు. స్వయంగా అర్జిదారుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని, ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రజాదర్బార్

కొత్తపేట (చైతన్యరథం) : ప్రజాదర్బార్ వేదికగా ప్రజల సమస్యలను తెలుసుకుని, సత్వరమే వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.శు క్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ వినతులను అందజేశారు. తక్షణమే వాటిని పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 312 వినతులు ప్రజల నుంచి అందగా పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.

# జగన్ నియంత్రత్వపోకడలపై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరించాలి : ప్రత్తిపాటి

**●న్యాయస్థానాల ఎదుట నేరస్తుల బలప్రదర్శనలతో... న్యాయవ్యవస్థపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు**



చిలకలూరిపేట (చైతన్యరథం): గత పాలకుల భూ దోపిడీ, ప్రభుత్వ స్థలాలు, ప్రజల భూముల అన్యాక్రాంతం ఇప్పట్లో కొలిక్కి వచ్చేట్టు కనిపించడం లేదని, ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే భూ ఆక్రమణల సమస్యల్ని ప్రభుత్వం, అధికార యంత్రాంగం పరిష్కరిస్తున్నా, మరలా రోజురోజుకీ కొత్తవి పుట్టుకొస్తున్నాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించి ప్రజల నుంచి సమస్యల తాలూకా అర్జీలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**జగన్ నియంత్రత్వ పోకడలపై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరించాలి**

అడ్డగోలుగా ఆర్థిక నేరాలకు పాల్పడి, ఇప్పటికే 16 నెలలు జైలు జీవితం గడిపిన జగన్, తాజాగా సీబీఐ కోర్టుకు హాజరయ్యే క్రమంలో హంగామా సృష్టించడం ప్రజాస్వామ్య నిబంధనలకు పూర్తి విరుద్ధమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గౌరవించాల్సిన న్యాయస్థానాలు, న్యాయమూర్తుల ఎదుట బలప్రదర్శనలు చేయడం కోర్టుకు గైర్హాజరు అవ్వాలన్న జగన్ ముందస్తు ప్రణాళికలో భాగమేనన్నారు. జగన్ నియంత్రత్వపోకడలు, రాజ్యాంగ విరుద్ధ చర్యలపై న్యాయస్థానాలు ప్రత్యేక దృష్టి సారించి, భవిష్యత్‌లో నిన్నటి తరహా ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. న్యాయస్థానాల ఎదుట నేరస్తుల బలప్రదర్శనలు.. ఇతర చర్యలతో న్యాయవ్యవస్థపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయన్నారు.

**చెరువు అన్యాక్రాంతం వ్యవహారం నిగ్గుతేల్చండి..**

పసుమర్రు గ్రామంలోని 11.20 ఎకరాల చెరువును పట్టాభూమిగా మార్చి అక్రమ రిజిస్ట్రేషన్ చేసి, అన్యాక్రాంతం చేసినట్టు, స్థానికంగా ఉన్న కృష్ణారెడ్డి డొంకలో ఆక్రమణలు పెరిగిపోయినట్టు నేడు ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినట్టు ప్రత్తిపాటి తెలిపారు. సర్వే నంబర్లు జాగ్రత్తగా పరిశీలించి, రీసర్వే చేసి చెరువు అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారం నిగ్గుతేల్చి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారుల్ని ఆదేశించామని, పట్టణ వ్యాప్తంగా ఉన్న కాలువలు, రోడ్లపై ఉన్న ఆక్రమణల్లో చాలావరకు తొలగించామని, మిగిలిన వాటిపై కూడా దృష్టి పెడతామని ప్రత్తిపాటి చెప్పారు.

**నిబంధనలు సడలించైనా పత్తి రైతులకు న్యాయం చేయాలి**

సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లలో వేగం పెంచాలని, తేమ నిబంధనలు సడలించైనా రైతులకు న్యాయం చేయాలని సీసీఐ అధికారుల్ని కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు.

ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిందే : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలోని మూడు మండలాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాల్సిందేనని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల పునర్విభజనపై కసరత్తు చేస్తున్న మంత్రుల కమిటీ శుక్రవారం ఎమ్మెల్యే వెంకట్రావును తుది నిర్ణయం చెప్పాలని కోరారు. గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం ఎన్టీఆర్ జిల్లాలోనే ఉందని మిగిలిన మూడు మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని తాను ఇప్పటికే ప్రతిపాదనలు పంపించినట్లు కమిటీకి తెలిపారు. గన్నవరం నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో పాలనాపరమైన సమస్యలు వస్తున్నాయని, అదేవిధంగా భౌగోళికంగా చూస్తే గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు ఈ మూడు మండలాలు జిల్లా కేంద్రమైన మచిలీపట్నంకు దూరంగా ఉండటంతో పాటు విజయవాడకు దగ్గరగా ఉన్నాయని, రాకపోకలకు సాగించేందుకు ఈ మూడు మండలాల ప్రజలకు విజయవాడ అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో కలిపితే అన్ని రకాలుగా ప్రజలకు, అధికారులకు ప్రయోజనకరంగా ఉంటుందని వివరించారు. ఇదే అంశంపై తాను గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో ప్రత్యేక బృందంతో సర్వే చేయించి ప్రజల అభిప్రాయాలను సేకరించగా మెజార్టీ ప్రజలు ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని కోరడంతో ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తాను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు యార్లగడ్డ కమిటీకి స్పష్టం చేశారు.

# 2029వ సంవత్సరంలోపు అర్హత ఉన్న ప్రతి ఇక్కరికి ఇంటి స్థలం

**●ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి సమస్యలపై వినతిపత్రాలను తీసుకున్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్**




విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి 2029వ సంవత్సరంలోపు ఇంటి స్థలం లేదా ఇల్లు నిర్మాణం చేసి అందజేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందిస్తున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖలు, కార్పోరేషన్ పరిధిలోని వివిధ విభాగాల అధికారులతో కలిసి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రజాదర్బార్ నిర్వహించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వారి సమస్యలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌కు తెలియజేశారు. మొత్తం 300కి పైగా వచ్చిన ఫిర్యాదులను తీసుకొని, వాటిని అధికారులకు అందజేసి పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు. ప్రజాదర్బారుకు వచ్చి ఆర్థిక సహాయం కోరిన నిరుపేదలకు ఆయన తన సొంత నిధుల నుండి అందజేశారు. 7వ డివిజన్ మొగల్రాజపురానికి చెందిన వాసంశెట్టి లిఖితకు డయాలసిస్ నిమిత్తం రూ.15,000, 13వ డివిజన్ పటమటకు చెందిన మొహమ్మద్ సికిందర్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15,000 అందజేశారు. అనంతరం నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సమావేశం నిర్వహించి ప్రజాదర్బారు ప్రాముఖ్యతను వివరించి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌డే : ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): "విజయవాడ సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వ విప్, నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. పరిష్కారాల కోసం "ప్రజాదర్బార్ కార్యక్రమం" నిర్వహించి తక్షణమే అర్జీ పెట్టుకున్న నిరుపేదలకు 1 తోపుడు బండి, 1 టిఫిన్ బండి, అంగవైకల్యంతో బాధపడుతున్న బొమ్మ రెడ్డి నాగవెంకట ప్రసాద్ వ్యక్తికి ట్రై బ్యాటరీ సైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ... సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ప్రజలు తమ సమస్యల మీద వచ్చినప్పుడు, సంబంధిత అధికారులందరిని కూర్చోబెట్టుకుని, ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, కొన్ని సంబంధిత ఆఫీసులకు ఆన్‌లైన్‌లో కంప్లైంట్లు పంపించి, ప్రజలు ఇచ్చిన అర్జీలన్నిటినీ పరిష్కరించే ఏర్పాట్లు చేశామని... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, ప్రతి శుక్రవారం శాసనసభ్యుని కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించబడుతోంది అని, ప్రజలు తమ సమస్యలను తీసుకుని వస్తే ఇక్కడే స్పాట్‌లో పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరిస్తున్నాం అని, ముఖ్యంగా సీఎం రిలీఫ్ ఫండ్స్, చిరు వ్యాపారులకు తోపుడు బళ్ళు, టిఫిన్ బళ్ళు, కులవృత్తులు చేసుకునే రజకులకు ఇస్త్రీ బళ్ల వంటివి కూడా నిత్యం అందిస్తున్నామని అన్నారు.

# నాయి బ్రాహ్మణ సోదరులతో నాదెండ్ల మనోహర్ మాట- ముచ్చట



తెనాలి (చైతన్యరథం): తెనాలి రైల్వే స్టేషన్ రోడ్‌లోని పలు సెలూన్లో మంత్రి నాదెండ్ల మనోహర్ నాయి బ్రాహ్మణ సోదరులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ... ఎన్నికలలో ఇచ్చి హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో సెలూన్ షాపులకు 150 నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించే విధంగా రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా నిరుపేద, మధ్య తరగతి నాయి బ్రాహ్మణులకు మేలు జరుగుతుందని హర్షాన్ని వ్యక్తం చేశారు, తొలిసారిగా తెనాలిలో ఈ పథకం అమల్లోకి వస్తుందని చెప్పారు. తెనాలి మున్సిపల్ పరిధిలో 150 యొక్క షాపులు, తెనాలి మండలంలో 31 షాపులకు కొల్లిపర మండలంలో 29 షాపులకు ఈ పథకం అమల్లోకి వచ్చింది. వచ్చే నెల నుండి ఈ షాపులవారు బిల్లు చెల్లించాల్సిన పనిలేదని తెలిపారు. 200 యూనిట్లకు పైబడి విద్యుత్ కాల్చితే అప్పుడు వీళ్ళు మొత్తం బిల్లు చెల్లించాల్సిందే. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కురగంటి రఘు రామయ్య పాల్గొన్నారు.

# పల్నాటి వీరుల ఉత్సవాల్లో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ

**●"తెలుగు సంప్రదాయ స్ఫూర్తిని ప్రపంచానికి చూపే ఉత్సవాలు ఇవే"**



మాచర్ల (చైతన్యరథం): నియోజకవర్గంలోని కారంపూడిలో మూడవ రోజు ఘనంగా నిర్వహించిన పల్నాటి వీరుల ఉత్సవాల్లో ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ప్రాంతీయ సంప్రదాయాలకు ఆదర్శప్రాయమైన ఈ మహోత్సవాలలో భాగంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పందేలు జీవీ ప్రత్యేకంగా ప్రారంభించారు. పల్నాటి పురాణ గాథల్లో, గ్రామీణ అస్తిత్వంలో, కారంపూడి ప్రాంతీయ వారసత్వంలో ఎడ్ల పందాలకు ఉన్న ప్రత్యేకతను గుర్తు చేస్తూ, పండుగకు భారీ సంఖ్యలో ప్రజలు, రైతులు, యువత హాజరయ్యారు.పల్నాటి వీరుల ఉత్సవాలు మన చరిత్ర గర్వాన్ని, రైతు బలాన్ని, తెలుగు సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబిస్తాయి.ఎద్దుల పందేలు అనేవి కేవలం క్రీడలు కాదు. ఇవి రైతు సొంత గౌరవం, శ్రమ, కష్టపడి పెంచిన పశువుల శక్తిని ప్రపంచానికి చూపించే వేదిక."యువతలో ధైర్యం, క్రీడాస్ఫూర్తి, టీమ్ స్పిరిట్ పెంపొందించే ఇలాంటి ఉత్సవాలను ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది."పాల్గొనే రైతు సోదరులు, ఎద్దుల యజమానులు ఎంతో శ్రమించి పందాలలో పాల్గొంటారు. వారు అందరూ అభినందనీయులు."అలాగే పల్నాటి గర్వానికి ప్రతీకగా నిలిచిన వీరుల గాథలను తరతరాలుగా యువతకు చేరవేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు, పల్నాటి వీరుల ఉత్సవ కమిటీ సభ్యులు, రైతు సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొని ఉత్సవాలకు మరింత శోభను తెచ్చారు.



# కడలి పుత్రులకు అండగా కూటమి ప్రభుత్వం

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు వెల్లడి, కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డోలా వీరాంజనేయస్వామి

ఒంగోలు, (చైతన్యరథం): ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఒంగోలు నగరంలోని ప్రకాశం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులతో కలిసి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ కడలి పుత్రులు మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. మత్స్యకారులకు ఎప్పుడు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీయేనని తెలియజే

మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే సహాయాన్ని గత ప్రభుత్వంలో 10 వేల రూపాయలను ఇస్తున్న దానిని కూటమి ప్రభుత్వం రూ.20 వేలుకు భృతి పెంచామని తెలిపారు. తెలిపారు. సబ్సిడీకి వలలు, మోటార్ బోట్లు ,జాకెట్స్ అందజేస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు బీమా సౌకర్యం కల్పించి ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలను ఆదుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సామాన్యులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు

## అధికారులకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి పిలుపు



కందుకూరు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాలతో లింగసముద్రం మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద, కందుకూరు శాసనసభ్యుడు ఇంటూరి నాగేశ్వరరావు శు క్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. పెద్దసంఖ్యలో తరలివచ్చిన వివిధ గ్రామాల ప్రజలు, తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొత్తం 110 అర్జీలు రాగా, ఎమ్మెల్యే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజల సమస్యలను సావధానంగా విన్నారు. చిన్న చిన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అక్కడున్న అధికారులకు సూచనలు చేశారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల పైన కూడా అర్జీలు వచ్చాయన్నారు. దరఖాస్తు దారులను పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పుకోకుండా, అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో వస్తున్న అర్జీలను ముఖ్యమంత్రి పోర్టల్‌లో అప్లోడ్ చేయబోతున్నామన్నారు. ఆ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిరంతరం పర్యవేక్షణ చేస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారి వి.బాలసుబ్రమణ్యం ఎమ్మార్వో కోటేశ్వరరావు, ఎంపీడీవో కె శ్రీనివాసరావు, అన్ని శాఖల అధికారులు లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, లింగసముద్రం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, పార్టీ నాయకులు వంకాయలపాటి మాల్యాద్రి, అడపా రంగయ్య, సోంపల్లి మనోహర్, మద్దెల రామారావు, పూరిమెట్ల మాల్యాద్రి అన్ని గ్రామ పార్టీ అధ్యక్షుడు పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



జీడీ నెల్లూరు నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే థామస్



నగరి నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

# సమస్యలను సత్వరం పరిష్కరించాలి

## అధికారులకు టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి పిలుపు



దర్శి, (చైతన్యరథం): సీఎం చంద్రబాబు స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలో అధికార యంత్రాంగం అప్రమత్తతతో ప్రజల సమస్యలను తక్షణం పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్‌గొట్టిపాటి లక్ష్మి అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు, భూములు ఆన్లైన్లో ఎక్కించడం, పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వేలు భూవివాదాల పట్ల రెవిన్యూ సిబ్బంది తక్షణమే పరిష్కారమయ్యే విధంగా శ్రద్ధ చూపాలన్నారు. మండల కేంద్రమైన దొనకొండ ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి పాల్గొని ప్రజల నుండి వినతులను అందుకున్నారు. విద్యుత్ సమస్యలు, పెన్షన్లు, రోడ్లు, డ్రైన్లు, చిన్న చిన్న వివాదాలు పోలీస్ కేసులు ఇలా ప్రజల సమస్యల పట్ల అధికార యంత్రాంగం మన ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సేవకులుగా పనిచేయాలని అందుకు నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అవినీతికి తావు లేకుండా ప్రజల అవసరాలు తీర్చాలని ఆమె స్పష్టం చేశారు. వచ్చే ప్రజా వేదిక నాటికి ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా అధికారులు కసరత్తు చేసి పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీల ప్రజానీకం, ఎమ్మార్వో రమాదేవి, ఎంపీడీవో వసంతరావు, పంచాయతీ, విద్యుత్, హౌసింగ్, వివిధ శాఖల అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు మోదీ అజనేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు తోహిద్, మండల ఐటీడీపీ అధ్యక్షులు వై చౌదరి, మండల తెలుగు యువత శేషు, సహకార బ్యాంక్ చైర్మన్‌లు, నీటి సంగం అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు, క్లస్టర్లు, యూనిట్ బూత్ ఇంచార్జిలు, కూటమి శ్రేణులు తదితరులు ఉన్నారు.

# గుండెపోటుతో టీడీపీ కార్యకర్త మృతి

## భావోద్వేగంతో పాడె మోసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, (చైతన్యరథం): ప్రకాశం జిల్లా కనిగిరి మండలంలోని చీర్లదిన్నె గ్రామానికి చెందిన కార్యకర్త, మాజీ సర్పంచ్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు అట్లా మల్లికార్జున్ రెడ్డి (32) గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూశారు.పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి,తన నాయకుడు గెలవాలని పనిచేసిన మల్లికార్జున్ రెడ్డి మరణవార్త కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తక్షణమే గ్రామానికి చేరుకుని, మల్లికార్జున్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భావోద్వేగానికి గురయ్యారు. అంతిమయాత్రలో పాల్గొని, పార్టీ కోసం, తన గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్త పాడెను స్వయంగా భుజాన మోసి, మల్లికార్జున్ రెడ్డిపై ఉన్న అభిమానాన్ని, కార్యకర్తల పట్ల ఉన్న గౌరవాన్ని నిరూపించారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అక్కడే ఉండి,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మీకు ఎప్పుడూ నేనున్నాను, మీ వెన్నంటే నిలబడతానని ధైర్యం చెప్పారు. గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది.



# కల్వర్టు పూడికతీతతో నివాసితులకు ఉపశమనం

## కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నేత డాక్టర్ గణేశ్ కుమార్ బృందం

నెల్లూరు, చైతన్యరథం): మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ 47వ డివిజన్‌లోని సచివాలయం రాజేంద్రనగర్ కుక్కలగుంట కూడలి వద్ద కల్వర్టు బ్లాక్ కావడంతో డ్రైనేజ్ నీరు నిలిచిపోయినట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డివిజన్ ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ బృందం ఆ ప్రాంతాన్ని సందర్శించి పూడికతీత పనులు చేపట్టాలని శానిటేషన్ విభాగ అధికారులకు సూచించారు. శానిటరీ సిబ్బంది పూడికతీత పనులతో పాటు పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమం శానిటరీ ఇంచార్జ్ అశోక్, శానిటేషన్ సెక్రటరీ హనీ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలోడివిజన్ ఉపాధ్యక్షులు మదనం బేటి మునిశేఖర్, ప్రధాన కార్యదర్శి కలవకుంట భాస్కర్, సిటీ మైనార్టీ నాయకులు మహాభాష, టీడీపీ నాయకులు కంచి కృష్ణ, కల్వకుంట సుధా, నీలకంఠ మునికృష్ణ, సునీల్ సింగ్ గౌడ్, కంచి కిరణ్, నెల్లూరు సిటీ టి ఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి సురేందర్ సింగ్, వలిపి శ్రీనివాసులు, మీనాటి భరత్, మేస్త్రీలు విజయ్, శేఖర్, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# పాతాళానికి పడిపోయిన వైసీపీ గ్రాఫ్

## మాజీమంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శ




రాప్తాడు, (చైతన్యరథం): ప్రజల్లో వైసీపీ గ్రాఫ్ పాతాళానికి పడిపోయింది కాబట్టే.. తమ గ్రాఫ్ పడిందని ప్రచారం చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ మండలానికి సంబంధించిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇందులో ముఖ్యంగా రోడ్లు, సాగునీరు, తాగునీరు, భూ సమస్యలు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు, పింఛన్లు, దారి సమస్యలపై అర్జీలు వచ్చాయి. ఎమ్మెల్యే సునీత ప్రతి ఒక్కరితో మాట్లాడి.. వారి సమస్యకు పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని సమస్యలకు అక్కడే పరిష్కారం చూపించారు. పీఏబీఆర్ కాలువ నుంచి చియ్యేడు చెరువుకు నీరు ఇవ్వాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. కక్కలపల్లి, రాచానపల్లి, ఇంద్రజిత్ నగర్, సోమలదొడ్డి, సదాశివ కాలనీలో 600 కుటుంబాల వారికి ఇళ్ల పట్టాల మంజూరు చేయాలని సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతపురం రూరల్ ఎంఆర్ఓ కార్యాలయాన్ని గతంలో టవర్ క్లాక్ సమీపంలో ఉన్న ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కళ్యాణదుర్గం రోడ్డు నుంచి బళ్లారి రోడ్డు మధ్యలో విద్యుత్ లైన్‌లు చాలా క్రిందికి వేలాడుతున్నాయని, దీనివల్ల స్కూల్ బస్సులకు, వాహనాలకు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. విద్యారణ్య నగర్ లో సుమారు 380 కుటుంబాలు నివసించే చోట ఇళ్ల పైభాగాన విద్యుత్తు లైన్లు ఉండడంతో ఇప్పటికే 15మంది వరకు మరణించారన్నారు. అయితే రూరల్ మండలంలో విద్యుత్ శాఖ ఏఈ పని తీరుపై ఎమ్మెల్యే సునీత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏ సమస్య చెప్పినా సరిగా స్పందించడం లేదన్నారు. ఎస్కే యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మినిమం స్కేల్ ఉద్యోగులకు 4వేల రూపాయలు జీతం పెంచే విషయం పై విజ్ఞప్తి చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, బాలలపై వేధింపులు, అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లు వంటి కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజలను, రైతులను అధికారులు తమ చుట్టూ తిప్పుకోవద్దన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే ఎక్కువ శాతం సమస్యలు స్థానికంగానే పరిష్కారమవుతాయన్నారు. ఎక్కువ శాతం రెవెన్యూ సమస్యలున్నాయని.. వీటిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అన్నదమ్ములు, రహదారి సమస్యలు వంటి వాటి మీద గ్రామ పెద్దలు చొరవ తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాలపై ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చాయని.. ఇప్పటికే సర్వే కూడా పూర్తి చేశారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాల కారణంగానే కాస్త ఆలస్యమవుతోందన్నారు. ప్రతి నిత్యం తాము అధికారులకంటే ఎక్కువగా ప్రజల మధ్య ఉంటున్నామన్నారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామని..గతంలో వైసీపీ నాయకులు ఏ రోజైనా ఇలా ప్రజల మధ్యకు వచ్చారా అని నిలదీశారు. వారి గ్రాఫ్ ఇప్పటికే ప్రజలు తుడిపేశారని.. రానున్న రోజుల్లో ఆ పార్టీ మనుగడే కష్టమని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి

పెనుకొండ, (చైతన్యరథం): ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలు, వాటి ప్రయోజనాలు విస్తృతంగా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సవితమ్మ పార్టీ క్లస్టర్ ఇంచార్జిలకు సూచించారు. పెనుకొండలో కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, "ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడం ప్రతి నాయకుడి బాధ్యత అన్నారు.





ముత్తుకూరు మండలం వల్లూరులో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం

## పులివెందుల టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవి వెల్లడి



పులివెందుల, (చైతన్యరథం): నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్నామని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి స్పష్టం చేశారు. పులివెందుల టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది.ప్రజా దర్బార్‌కు తరలివచ్చిన ప్రజల నుండి బిటెక్ రవి స్వయంగా అర్జీలను స్వీకరించారు. కేవలం అర్జీలు తీసుకోవడమే కాకుండా, బాధితులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యల తీవ్రతను, పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. వారి కష్టాలను ఓపికగా ఆలకించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ప్రజల నుండి వచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, సంబంధిత శాఖల అధికారులతో బిటెక్ రవి గారు మాట్లాడారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన ప్రతి అర్జీని గౌరవించి, వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ.. "ప్రజా దర్బార్‌లో వచ్చిన ఏ ఒక్క అర్జీని కూడా నిర్లక్ష్యం చేయకూడదు. వ్యవస్థలో ప్రతి అధికారి తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలి. సమస్య పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి రాకూడదు. ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేయాలి," అని అన్నారు.తాము ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని బిటెక్ రవి పునరుద్ఘాటించారు.



# ప్రజాదర్బార్‌కు పోటెత్తిన అర్జీలు

## తక్షణ చర్యలకు అధికారులకు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆదేశాలు

మడకశిర, (చైతన్యరథం): మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రతి శుక్రవారం మడకశిరలోని తమ క్యాంపు కార్యాలయం వద్ద ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక వద్దకు ప్రజలు తమ అర్జీలతో పోటెత్తారు. అర్జీదారుల సమస్యలను విన్న ఎమ్మెల్యే వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలు, పారిశుధ్య సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, వికలాంగులు, వృద్ధులు వివిధ విభాగాలకు చెందిన వారంతా తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి సైతం ప్రజల వద్ద అర్జీలను సేకరించి వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్యేకు సహకరించారు.



మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సతీమణి వసంతలక్ష్మి సీఎం సహాయనిధి చెక్కులను స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్

## కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి ఎరిక్సన్ బాబు

యర్రగొండపాలెం, (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అర్జీల రూపంలో అర్జీదారుల నుండి తీసుకున్నారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షుడు చిట్యాల వెంగళ రెడ్డి టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.




# సమస్యలు సత్వరం పరిష్కరిస్తా

## కార్యకర్తలకు మంత్రి సవిత హామీ

పెనుకొండ, (చైతన్యరథం): పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మను కలసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చర్చించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై స్పందించి తక్షణ పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని మంత్రి సవితమ్మ హామీ ఇచ్చారు.



# చొరబాటుదారుల రక్షణకు విపక్షాల ఆరాటం

## ఎన్డీయేతర పక్షాలపై హోంమంత్రి అమిత్ షా విమర్శ



కొన్ని రాష్ట్రాలు చొరబాటుదారుల్ని రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిలిపివేయాలంటూ వస్తోన్న డిమాండ్ల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "చొరబాటుదారుల్ని అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకం. అంతేగాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించేందుకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉంది. కొన్ని రాజకీయ పార్టీలు వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి. అందుకే ఎన్నికల సంఘం చేపట్టిన సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్నాయి" అని అమిత్ షా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఇక్కడ ఏ పార్టీ, రాష్ట్రం పేరును ఆయన ప్రస్తావించలేదు. కానీ.. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారం సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు లేఖ రాసిన నేపథ్యంలోనే భాజపా అగ్రనేత నుంచి స్పందన రావడం గమనార్హం. ఇక తాను రాసిన లేఖలో ఎస్ఐఆర్ గురించి మమత విమర్శలు చేశారు. ఆ సవరణ తమ రాష్ట్రంలో ఆరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆరోపించారు. కనీస సన్నద్ధత, తగినంత ప్రణాళిక స్పష్టమైన సమాచారం లేకుండా ఎన్నికల సంఘం అధికారులు, పౌరులపై ఎస్ఐఆర్ రుద్దుతోందన్నారు. బూత్ స్థాయి అధికారులు పని వేళల్లో ఓటర్లను కలవడం అసాధ్యమని, ఈ కసరత్తు అత్యంత బలహీన ప్రాతిపదికన సాగుతోందనడానికి ఇది నిదర్శనమని మమత తెలిపారు. ఎస్ఐఆర్ పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఈ లేఖపై భాజపా స్పందించింది. మోసపూరితంగా సృష్టించుకున్న ఓటు బ్యాంకును కాపాడుకోవడానికే మమత ఆరాట పడుతున్నారని, నాటకీయతకు దిగుతున్నారని దుయ్యబట్టింది.

# ఐదేళ్లూ కర్ణాటక సీఎం సిద్ధరామయ్యే!

## మద్దతు ప్రకటించిన ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్



కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ మార్పు ప్రచారానికి ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా ఐదేళ్లూ సిద్ధరామయ్యే కొనసాగుతారని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పష్టం చేశారు. తామంతా ఆయనకు సహకరిస్తామని వెల్లడించారు. ఈ మేరకు 'ఎక్స్' పోస్ట్‌లో క్లారిటీ ఇచ్చారు."మొత్తం 140 మంది శాసనసభ్యులు నా ఎమ్మెల్యేలే. అయినా గ్రూపులు కట్టడం నా రక్తంలోనే లేదు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సీఎం నిర్ణయించారు. మంత్రి కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఈ క్రమంలోనే ఢిల్లీలోని హైకమాండ్‌తో వారు సమావేశం అవడం సాధారణమే అది వారి హక్కు కూడా..!. అధిష్టానం వద్దకు వెళ్లొద్దని మేం వారిని ఆపలేం కదా..!. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సీఎం చెప్పారు. ఆయనకు మేమంతా అభినందనలు తెలియజేస్తున్నాం. ఆయనతో కలిసి పనిచేస్తాం. సీఎం అయినా.. నేనైనా పదే పదే చెప్పేది ఒక్కటే... హైకమాండ్ ఆదేశాలకు మేం కట్టుబడి ఉంటాం" అని డీకే శివకుమార్ తన పోస్టులో రాసుకొచ్చారు. 2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్... గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. గురువారంతో సిద్ధరామయ్య నేతృత్వంలోని సర్కారుకు రెండున్నరేళ్లు నిండాయి. దీంతో రాజకీయం వేడెక్కింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మద్దతుదారులు ఒక్కొక్కరుగా ఢిల్లీకి వెళ్లడంతో ఈ ప్రచారం మరింత జోరందుకుంది. సీఎంగా శివకుమార్‌కు పగ్గాలు ఇవ్వాలని ఆయన మద్దతుదారులు హైకమాండ్‌ను అభ్యర్థించినట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే, అధికార పంపిణీ అంశాన్ని మొదటి నుంచి తోసిపుచ్చుతున్న సిద్ధరామయ్య, ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని పలుమార్లు బహిరంగంగానే చెప్పారు. ఎమ్మెల్యేల్లో అత్యధికుల మద్దతు తనకే ఉందని అన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఢిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలతో వేర్వేరుగా సమావేశమై మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. క్యాబినెట్‌లో మార్పులు చేస్తే అసంతృప్తులను బుజ్జగించొచ్చని సీఎం భావించారు. ఇందుకు హైకమాండ్ నుంచి కూడా అంగీకారం లభించినట్లు సమాచారం.

# పిండిమరతో బాంబుల తయారీ

## ఢిల్లీ బాంబు పేలుడు కేసు విచారణలో విస్తుపోయే విషయాలు



ఢిల్లీ పేలుడు కేసు విచారణ ముందుకు సాగుతున్న కొద్దీ విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితులు పేలుడు పదార్థాలు, బాంబులను తయారు చేసేందుకు అనుసరించిన విధానాలను చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. తాజాగా పేలుడు పదార్థాలను తయారు చేయడానికి పిండి మరను ఉపయోగించినట్లు విచారణలో తేలింది. ప్రధాన నిందితుల్లో ఒకడైన ముజమ్మిల్ షకీల్ పిండి మర సాయంతో యూరియాను గ్రైండ్ చేసినట్లు తెలిసింది. కొన్ని ఎలక్ట్రికల్ మెషీన్లను కూడా వాడినట్లు వెల్లడైంది. వీటన్నింటినీ దర్యాప్తు అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్లో ఉన్న ట్యాక్సీ డ్రైవర్ ఇంటి నుంచి సేకరించారు. అద్దెకు తీసుకున్న ఆ ఇంట్లోనే అతడు దాన్ని ఉపయోగించినట్లు తెలిసింది. గతంలో అక్కడే 360 కిలోల అమ్మోనియం నైట్రేట్ అభ్యమైన విషయం తెలిసిందే. యూరియాను పిండి మరలో మెత్తగా రుబ్బి దాన్ని ఎలక్ట్రికల్ మెషీన్లతో రిఫైన్ చేసేవాడని విచారణలో వెల్లడయింది. వాటి నుంచి బాంబులకు కావాల్సిన కెమికల్స్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు అధికారులు ట్యాక్సీ డ్రైవర్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. తన కొడుకును అల్‌ఫలాహ్ మెడికల్ కాలేజ్‌కు ట్రీట్‌మెంట్ కోసం తీసుకెళ్లినప్పుడు మొదటిసారి ముజమ్మిల్‌ను కలిసినట్లు విచారణలో వెల్లడించాడు. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడులో 15 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అనేక మంది గాయపడ్డారు. ఉగ్రవాది ఉమర్ ఉన్ నబీ, హ్యుందాయ్ ఐ20 కారులో ఆత్మాహుతి చేసుకొని ఈ దారుణానికి ఒడిగట్టాడు. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అదుపులోకి తీసుకున్నారు. దీంట్లో అల్‌ఫలాహ్ వర్సిటీకి చెందిన చాలా మంది డాక్టర్లకు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. దీనిపై విస్తృత స్థాయిలో దర్యాప్తు కొనసాగుతోంది.



## డాక్టర్లే పురోహితులు... నర్సులే పేరంటాళ్లు..!

# ఎమర్జెన్సీ వార్డులో అరుదైన వివాహ వేడుక

కొచ్చి, కేరళలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. ఓ పెళ్లి వేడుకకు ప్రైవేటు ఆసుపత్రి అత్యవసర విభాగమే వేదికగా మారగా.. వైద్యులు. అక్కడి సిబ్బంచే అతిథులయ్యారు. వివరాల్లోకి వెళ్తే...తంబోలికి చెందిన బీఎం శరణ్, అంప్పుకలోని కొమ్మాడికి చెందిన ఆవనికి శుక్రవారం మధ్యాహ్నం వివాహం జరగాల్సి ఉంది. శుక్రవారం ఉదయం వధువును అలంకరణ కోసం కుమారకోమ్‌కు సుకెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో నవవధువుకు గాయాలయ్యాయి. దీంతో స్థానికులు ఆమెను కొట్టాయంలోని మెడికల్ కాలేజీకి హుటాహుటిన తీసుకెళ్లారు. వెన్నెముక భాగంలో గాయం కావడంతో వైద్యుల సూచన మేరకు ప్రత్యేక వైద్యం కోసం. కోచిలోని వీపీఎస్ లేక్షోర్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఇరు కుటుంబ సభ్యులు ఆందోళనతో హుటాహుటిన ఆస్పత్రి వద్దకు చేరుకొని.. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తాము అనుకున్న ముహూర్తానికే వివాహం. జరిపించాలని నిశ్చయానికి వచ్చి వైద్యులను సంప్రదించారు. ఇరు కుటుంబాలూ కోరడంతో వైద్యులూ సరే అన్నారు. ఎమర్జెన్సీ గదిలోనే తాళి కట్టేలా ఏర్పాట్లు చేశారు. బంధుమిత్రుల కోలాహలం మధ్య ఎంతో సందడిగా జరగాల్సిన ఈ వివాహం... రోడ్డు ప్రమాదం కారణంగా కేవలం కొద్దిమంది వైద్యులు, ఆరోగ్య సిబ్బంది. ఇరు కుటుంబాల సమక్షంలో ముహూర్తం సమయానికి జరిపించారు. వధువుకు వెన్నెముక భాగంలో గాయమైందని, త్వరలోనే శస్త్రచికిత్స చేయనున్నట్లు వైద్యులు తెలిపారు.

# దుబాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

## పేలిన తేలికపాటి భారత యుద్ధ విమానం.. పైలట్ మృతి

దుబాయ్ వేదికగా జరుగుతోన్న ఎయిర్ షోలో ప్రమాదం జరిగింది. భారత్‌కు చెందిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్ కూలిపోయింది. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఎయిర్ షోలో విన్యాసాలు చేస్తుండగా, తేజస్ ఒక్కసారిగా కూలిపోయి భారీగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో యుద్ధ విమాన పైలట్ ప్రాణాలు కోల్పోయినట్లు భారత వాయుసేన వెల్లడించింది. "దుబాయ్ ఎయిర్‌షోలో తేజస్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో పైలట్ తీవ్ర గాయాలై మృతిచెందడం దిగ్భ్రాంతికరం. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. ఈ కష్టసమయంలో పైలట్ కుటుంబానికి అండగా ఉంటాం.

ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపడుతాం" అని వాయుసేన తమ ప్రకటనలో తెలిపింది. యుద్ధ విమానం ఒక్కసారిగా కూలి మంటలు చెలరేగిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. నెగెటివ్ జీ-ఫోర్స్ టర్న్ నుంచి పైలట్ యుద్ధవిమానాన్ని వెనక్కి మళ్లించే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. దుబాయ్ ఎయిర్‌షోలో ప్రపంచంలోనే అతి పెద్ద వైమానిక ప్రదర్శనలో ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలకు చెందిన విమానయాన సంస్థలు ఈ ఎయిరోషోలో పాల్గొని సందడి చేస్తాయి. ఇక ప్రమాదానికి గురైన తేజస్ యుద్ధ విమానాన్ని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారుచేసింది. ఇది పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 4.5వ తరం ఫైటర్ జెట్. ప్రస్తుతం భారత వాయుసేనలో ఎంకే! ఒన్ తేజస్ జెట్లు ఉన్నాయి. ఈ యుద్ధ విమానాలు ప్రమాదానికి గురవడం ఇది రెండోసారి. ఈ ఏడాది మార్చిలో రాజస్థాన్లోని జైసల్మేర్లో తేజస్ ఫైటర్ జెట్ శిక్షణ సార్టీలో ఉండగా కూలిపోయింది. ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డారు.



# ‘కాప్’ను చుట్టుముట్టిన అగ్నికీలలు



- ప్రమాదంలో 21మందికి గాయాలు
- పరుగులు తీసిన ప్రతినిధులు, సిబ్బంది
- ప్రమద కారణాలపై సాగుతోన్న దర్యాప్తు

అంతర్జాతీయ వాతావరణ శిఖరాగ్ర సదస్సు అగ్నికీలల్లో చిక్కుకుని బెంబేలెత్తింది. ఐక్యరాజ్య సమితి కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ -30 పేరిట బ్రెజిల్‌లోని బెలెమ్‌లో నిర్వహిస్తున్న సదస్సులో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో సదస్సుకు హాజరైన వేలమంది రక్షణ కోసం పరుగులు తీశారు. ప్రమాదంలో 21మంది గాయాలపాలయ్యారు. సభా ప్రాంగణంలోని బ్లూజోన్ ప్రాంతంలో మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో తొలుత నిప్పు రాజుకున్నట్టు సమాచారం. సదస్సుకు సంబంధించిన సమావేశాలు, సంప్రదింపులు, వివిధ దేశాలు నెలకొల్పిన పెవిలియన్లు, మీడియా సెంటర్‌వంటి కీలక ప్రదేశాలన్నీ ఇక్కడే ఉన్నాయి. అగ్ని ప్రమాదం వార్త గుప్పుమనగానే సభకు విచ్చేసిన జనం నలుదిక్కులా నిష్క్రమణ మార్గాల దిశగా పరుగులు తీశారు. మైక్రోవేవ్‌లో మంటలు రేగడంతో ప్రమాదం సంభవించినట్టు అగ్నిమాపక విభాగం అధికారులు భావిస్తున్నారు. వాతావరణ సంక్షోభం పరిష్కారానికి అంతర్జాతీయ ప్రయత్నాల బలోపేతానికి ఒప్పందం కుదుర్చుకోవడంపై చర్చలు జరుగుతుండగా ప్రమాదం జరిగింది. గురువారం సదస్సుకు సంబంధించిన సమావేశాలతోపాటు సంప్రదింపులు, వివిధ దేశాలు నెలకొల్పిన పెవిలియన్లు, మీడియా సెంటర్ వంటి కీలక ప్రదేశాలు ఉన్న ‘బ్లూజోన్’లో మంటలు చెలరేగాయి. ప్రమాదంతో సదస్సుకు హాజరైన వేలాది మంది ప్రాణభయంతో పరుగులు తీశారు. ఈక్రమంలో అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి.. మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు బ్రెజిలియన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. అయితే, వారు ఎవరనే వివరాలు మాత్రం వెల్లడించలేదు. గాయపడినవారిలో 12మంది ఇప్పటికే డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. అగ్నిప్రమాద సమయంలో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ కూడా ఇక్కడే ఉన్నారు. యూఎన్ భద్రతా రక్షణ అధికారులు వెంటనే స్పందించి గుటెర్రస్‌తో పాటు మిగిలినవారిని బయటకు తరలించారు.

ప్రమాదానికి గల కారణాలను కనుగొనేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అయితే, మైక్రోవేవ్ లేదా విద్యుత్ పరికరం కాలిపోవడం కారణమై ఉండవచ్చని అగ్నిమాపక అధికారులు తాజాగా అంచనా వేస్తున్నారు. వాతావరణ ఆర్థికసాయం, శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడం అనేదానిపై జరుగుతున్న సదస్సులో హాజరైన దేశాల మధ్య ఒప్పందం కుదరాల్సి ఉంది. ప్రమాదం నేపథ్యంలో ఒప్పందానికి సంబంధించిన కీలక చర్చలకు అంతరాయం కలిగింది.

**భూపేంద్ర యాదవ్ సురక్షితం..**

ఇక, సదస్సుకు భారత పర్యావరణ మంత్రి భూపేంద్ర యాదవ్ హాజరయ్యారు. ప్రమాద సమయంలో భారత ప్రతినిధి బృందంతో కలిసి ఆయన కూడా బ్లూజోన్ లోపలే ఉన్నారు. ఘటన నేపథ్యంలో వారంతా సురక్షితంగా ఉన్నారని, మంటలు వ్యాపించిన వెంటనే బయటకు వచ్చేశారని మంత్రిత్వశాఖ ప్రతినిధి తెలిపారు.

# ఎయిర్ షోలో ఘోరం

**- కుప్పకూలిన భారత తేజస్ యుద్ధ విమానం**
**- పైలట్ దుర్మరణం.. ప్రకటించిన ఐఏఎఫ్**



దుబాయ్ ఎయిర్ షోలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారత్ తయారుచేసిన తేజస్ యుద్ధ విమానం కుప్పకూలింది. అందులోని పైలట్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలినట్టు ఐఏఎఫ్ ప్రకటన చేసింది. ఎయిర్ షో సమయంలో ప్రదర్శన ఇస్తుండగా.. విమానం కూలిపోయింది. దట్టమైన నల్లటి పొగ ప్రాంతం మొత్తం అలుము కుంది. దీంతో అక్కడికి వచ్చిన ప్రేక్షకులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేసిన తేజస్ ఫైటర్ జెట్ స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 2:10 గంటల ప్రాంతంలో.. గాల్లో చక్కర్లు కొడుతుండగా అకస్మాత్తుగా కూలింది. దీంతో దుబాయ్ ఎయిర్ షోను వీక్షించడానికి భారీగా తరలివచ్చిన జనం.. అక్కడ గుమిగూడారు. తేజస్ యుద్ధ విమానం.. గాల్లో గింగిరాలు తిరిగి నేలను ఢీకొట్టిన వెంటనే క్రాష్ అయింది. ప్రమాద కారణాలను తెలుసుకోవడానికి కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీని ఏర్పాటు చేస్తున్నట్టు ఐఏఎఫ్ ప్రకటించింది. ఈ సందర్భంలో పైలట్ కుటుంబానికి ఐఏఎఫ్ అండగా ఉంటుందని ప్రకటించింది. ఇక ఈ తేజస్ యుద్ధ విమాన ప్రమాదం జరిగిన వెంటనే ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్, సంబంధిత అధికారులు.. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# పాక్‌లో పేలిన బాయిలర్

**ఫైసలాబాద్‌లో ఘోర ప్రమాదం - 15మంది సిబ్బంది మృత్యువాత**



పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్ ఫైసలాబాద్‌లో గ్లూ (గమ్) తయారీ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించింది. బాయిలర్ పేలి సుమారు 15మంది మృత్యువాత పడ్డారు. మరికొందరు గాయపడ్డారు. అయితే పేలుడుకు గల కారణాలేంటనేది తెలియరాలేదు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా పేర్కొంది. ఘటన అనంతరం ఫ్యాక్టరీ యజమాని పరారవగా.. మేనేజర్‌ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేలుడు దాటికి ఫ్యాక్టరీ భవనంతోపాటు చుట్టుపక్కల ఇళ్లు కూడా దెబ్బతిన్నాయి. ఘటనపై పంజాబ్ సీఎం మరయం నవాజ్ షరీఫ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సహాయక చర్యలకు ఆదేశించారు. పాకిస్థాన్‌లోని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను గాలికొదిలేయడంతో తరచూ ఇటువంటి ప్రమాదాలకు కారణమని స్థానిక మీడియా పేర్కొంది. గత ఏడాది ఇదే ఫైసలాబాద్‌లో బాయిలర్ పేలుడు జరిగి 12మంది మృత్యువాతపడ్డారు. వారం క్రితం కరాచీలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలోనూ పేలుడు సంభవించి నలుగురు మృత్యువాత పడ్డారని మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

# పనిచేయని టారిఫ్‌ల వ్యూహం!

**కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ నివేదిక**



విదేశాల నుంచి అమెరికాకు దిగుమతి అవుతోన్న వస్తువులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు అనుకున్నంత పని చేయలేదని కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ (సీబీవో) వెల్లడించింది. ఈ సుంకాలతో వాణిజ్య లోటు నాలుగు ట్రిలియన్ డాలర్లు తగ్గుతుందని తొలుత అంచనా వేసింది. కానీ వాస్తవంగా మూడు ట్రిలియన్ డాలర్ల మేర తగ్గే అవకాశం ఉందని వెల్లడించింది. జనవరినుంచి నవంబర్ మధ్య ట్రంప్ విధించిన సుంకాల ప్రభావం ఆధారంగా సీబీఓ గణాంకాలు వెల్లడించింది. 11 సంవత్సరాల్లో ప్రాథమిక లోటు 2.5 ట్రిలియన్ డాలర్లు తగ్గుతుందని, ఫలితంగా ప్రభుత్వ ఖర్చులు 500 బిలియన్ డాలర్లు తగ్గుతాయని పేర్కొంది. అయితే ఆగస్టు అంచనాలకంటే ఇది తక్కువ కావడం గమనార్హం. అప్పుడవి వరుసగా 3.3 ట్రిలియన్ డాలర్లు, 700 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కొత్త డేటా ఆధారంగా తన అంచనాలను సవరించింది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరినుంచి శత్రువు, మిత్రుడు అని తేడా లేకుండా టారిఫ్‌లతో బెదిరించారు. తన దేశ ఉత్పత్తులకు విదేశాల్లో మార్కెట్లను విస్తృతం చేసుకునేందుకు, వాణిజ్య లోటును తగ్గించుకునేందుకు, ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ఈ టారిఫ్‌లను ఆయుధంగా వాడుతున్నారు. రెండు దేశాల మధ్య యుద్ధాలు ఆపేందుకు సుంకాలతోనే బెదిరించానని పలుమార్లు ప్రకటించుకున్నారు. సుంకాలు అమెరికా ఖజానాకు ఊహించని లాభాలు తెచ్చిపెట్టాయని ట్రంప్ యంత్రాంగం గొప్పలు చెప్తోంది. అయితే విమర్శకులు మాత్రం భిన్నమైన వాదనలు వినిపిస్తున్నారు. దిగుమతి అవుతోన్న వస్తువుల ధరల మోతతో వినియోగదారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని వాదిస్తున్నారు.

# విశ్వసుందరిగా మెక్సికో భామ

**తొలి ప్రయత్నంలోనే ఫాతిమా బాష్ విజయం**
**భారత్‌కు నిరాశ మిగిల్చిన మణిక విశ్వకర్మ**

ఈ ఏడాది విశ్వసుందరి కిరీటం మెక్సికో భామను వరించింది. థాయిలాండ్ వేదికగా జరిగిన మిస్ యూనివర్స్-2025 పోటీల్లో మిస్ మెక్సికో ఫాతిమా బాష్ విజేతగా నిలిచారు. గతేడాది మిస్ యూనివర్స్‌గా నిలిచిన డెన్మార్క్ భామ విక్టోరియా కెజార్ హెల్విగ్.. ఫాతిమాకు అందాల కిరీటాన్ని అందజేశారు. అందాల పోటీల్లో పాల్గొన్న తొలి ప్రయత్నంలోనే ఫాతిమా విశ్వసుందరిగా నిలిచి అందర్నీ ఆశ్చర్యపర్చారు. ప్రపంచ దేశాలనుంచి దాదాపు 120మందికి పైగా పోటీల్లో పాల్గొనగా.. వారందరినీ వెనక్కినెట్టి పాతికేళ్ల భామ అందాల కిరీటాన్ని దక్కించుకుంది. ఇక తొలి రన్నరప్‌గా థాయిలాండ్‌కు చెందిన ప్రవీనర్ సింగ్, రెండో రన్నరప్‌గా వెనెజువెలాకు చెందిన స్టిఫానీ అబాసలీ నిలిచారు. మెక్సికోలోని శాంటియాగో డి తెపా ప్రాంతానికి చెందిన ఫాతిమా.. ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు చేశారు. స్కూల్లో చదువుతున్నప్పుడు డిస్లెక్సియా, హైపర్ యాక్టివిటీ డిజార్డర్‌తో బాధ పడినట్టు ఫాతిమా గతంలో తెలిపారు. వాటిని దాటుకొని అందాల పోటీలకు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు. ఈ ఏడాది సెప్టెంబరులో జరిగిన మిస్ యూనివర్స్ మెక్సికో 2025 పోటీల్లో విజేతగా నిలిచారు.

ఈ పోటీల్లో భారత్‌నుంచి మణికా విశ్వకర్మ ప్రాతినిధ్యం వహించినప్పటికీ.. కిరీటం దక్కించుకోలేకపోయారు. రాజస్థాన్‌కు చెందిన మణిక.. స్విమ్‌సూట్ రౌండ్‌తో టాప్ 30వరకు చేరుకున్నారు. టాప్ 12లో నిలవలేకపోవడంతో.. ఈ ఏడాది భారత్‌కు అందాల కిరీటం చేజారింది. ఇక, మిస్ యూనివర్స్ పోటీల్లో భారత బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్.. న్యాయనిర్ణేతల్లో ఒకరిగా ఉండటం విశేషం.



ఫాతిమా బాష్



మణిక విశ్వకర్మ

మిస్ యూనివర్స్ విజేతకు నగదు బహుమతి ఎంతనే వివరాలను ఆర్గనైజేషన్ వెల్లడించలేదు. అయితే, విశ్వసుందరి కిరీటం దక్కినవారికి 2.5 లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ ఇస్తారని కథనాలు వినిపిస్తున్నాయి. దీంతోపాటు ప్రతి నెలా 50వేల డాలర్ల వేతనం అందుతుంది. అందాల రాణి ధరించే కిరీటం ధర 5 మిలియన్ డాలర్లకు (దాదాపు రూ.44కోట్లు) పైనే ఉంటుంది. విశ్వసుందరికి న్యూయార్క్ నగరంలో మిస్ యూనివర్స్ అపార్ట్‌మెంట్‌లో ఏడాదిపాటు ఉచిత నివాస సౌకర్యం కల్పిస్తారు. అలాగే, విజేతకు ప్రొఫెషనల్ మేకప్ ఆర్టిస్ట్, సహాయకులతో కూడిన బృందాన్ని ఉచితంగా నియమిస్తారు. కిరీటం సొంతం చేసుకున్నవారు మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్‌కు ఏడాదిపాటు చీఫ్ అంబాసిడర్‌గా కొనసాగాలి. దానిలోభాగంగా సంస్థ నిర్వహించే సామాజిక కార్యక్రమాలు, పార్టీలు, ప్రెస్ కాన్ఫరెన్సులకు హాజరవ్వాల్సి ఉంటుంది. విశ్వసుందరిగా నిలిచినవారు ఏడాదిపాటు ఉచితంగా ప్రపంచమంతా చుట్టి రావచ్చు. ఈ సమయంలో హోటల్, రెస్టారెంట్ల ఖర్చులను కూడా నిర్వాహక సంస్థే భరిస్తుంటుంది.

స్పోర్ట్స్

చైతన్యరథం

# గిల్ అవుట్.. పంత్‌కు కెప్టెన్సీ

## - నేటి నుంచి సౌతాఫ్రికాతో భారత్ రెండో టెస్ట్



సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో చావోరేవో తేల్చుకునేందుకు టీమిండియా సిద్ధమైంది. గువాహటి వేదికగా శనివారం మొదలయ్యే రెండో టెస్టులో గెలిచి సిరీస్ ను 1-1తో సమం చేయాలని పట్టుదలగా ఉంది. అయితే, కెప్టెన్ శుభ్ మన్ గిల్ మెడ నొప్పి కారణంగా ఈ మ్యాచ్‌కు దూరం కావడం ఆందోళనకరంగా పరిణమించింది. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడనొప్పితో మైదానాన్ని వీడిన విషయం తెలిసిందే. అతడు పూర్తిగా కోలుకోకపోవటంతో ప్రస్తుతం అతన్ని జట్టు నుంచి రిలీజ్ చేశారు. దీంతో గిల్.. శు క్రవారమే ముంబయికి పయనమయ్యాడు. అతడు మొదట జట్టుతోపాటు గువాహటికి చేరుకున్నప్పటికీ ప్రాక్టీస్‌లో పాల్గొనలేదు. అతడు ముంబయిలో కొన్ని రోజులు విశ్రాంతి తీసుకున్న తర్వాత మరోసారి వైద్యులను సంప్రదించనున్నాడు. అయితే అతన్ని బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు పంపే విషయమై ఇప్పటివరకైతే బీసీసీఐ ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. మరికొన్ని రోజుల్లో దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. గిల్ గైర్హాజరీలో వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ టీమిండియాకు సారథ్యం వహించనున్నాడు.

దీంతో ఓ అరుదైన రికార్డును పంత్ సొంతం చేసుకోనున్నాడు. వికెట్ కీపర్ కెప్టెన్‌గా పని చేసిన రెండో ఆటగాడిగా పంత్ నిలవనున్నాడు. ఈ జాబితాలో తొలి స్థానం క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీదే. ధోనీ తర్వాత ఈ ఫీట్ అందుకున్న రెండో భారత కెప్టెన్, వికెట్ కీపర్‌గా పంత్ రికార్డు సృష్టించనున్నాడు.

రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా ఇప్పటికే 0-1తో వెనకబడి ఉంది. కోల్‌కతా టెస్ట్‌లో 124 పరుగుల విజయలక్ష్యాన్ని ఛేదించలేక భారత జట్టు 93 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఆ మ్యాచ్‌లో 30 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా జట్టు విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో పరాజయం పాలు కావొద్దంటే భారత జట్టు కచ్చితంగా రెండో టెస్ట్ మ్యాచ్‌లో గెలవాల్సిందే.

అయితే, తుదిజట్టులో గిల్ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారన్నది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయంపై పంత్ స్పందిస్తూ.. తాము ఇప్పటికే గిల్ రీప్లేస్మెంట్ గురించి నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. కానీ ఆ ఆటగాడి పేరు మాత్రం వెల్లడించలేదు.

**ఆరుగురు స్పెషలిస్టు బ్యాటర్లు**

ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ సబా కరీం కీలక వ్యాఖ్యలు చేశాడు. గువాహటిలోని బర్సపరా స్టేడియంలో తొలిసారిగా టెస్టు మ్యాచ్ జరుగుతున్న తరుణంలో.. భారత జట్టు ఆరుగురు స్పెషలిస్టు బ్యాటర్లను ఆడించాలని సూచించాడు. అదే విధంగా ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు సీమర్లకు తుది జట్టులో చోటు ఇవ్వాలని పేర్కొన్నాడు. ఇందులో భాగంగా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌పై వేటు వేయక తప్పదని సబా కరీం అభిప్రాయపడ్డాడు. ఒక స్పోర్ట్స్ ఛానల్‌తో కరీం మాట్లాడుతూ శుభ్‌మన్ గిల్ లేకపోవడం టీమిండియాకు పెద్ద దెబ్బ, ఇలాంటి సమయంలో తుది జట్టులోకి సాయి సుదర్శన్‌తో పాటు దేవదత్ పడిక్కల్‌ను కూడా తీసుకుంటే మంచిదని సూచించాడు.

## టెస్ట్‌మ్యాచ్ మధ్యలో భూకంపం..



బంగ్లాదేశ్, ఐర్లాండ్ మధ్య జరుగుతున్న రెండో టెస్ట్ మూడోరోజు శు క్రవారం షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఢాకా నగరంలో మ్యాచ్ జరుగుతుండగా భూకంపం రావడంతో మైదానంలో ఉన్న ఆటగాళ్లంతా భయాందోళనలకు గురయ్యారు. మ్యాచ్ ఉన్నఫలంగా ఆగిపోయింది. ఆటగాళ్లు, అంపైర్లు బౌండరీ లైన్ వైపు పరుగులు పెట్టారు. కొందరు మైదానంలోనే కింద పడుకుండిపోయారు. ప్రేక్షకులు ఏం జరుగుతుందో అర్థం కాక స్టేడియం బయటికి పరుగులు తీశారు. దీంతో కాసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. మూడు, నాలుగు నిమిషాల తరువాత భూకంపం ధాటి తగ్గడంతో సాధారణ పరిస్థితి నెలకొంది. మ్యాచ్ తిరిగి ప్రారంభమైంది. ఈ షాకింగ్ ఘటన ఐర్లాండ్ ఇన్నింగ్స్ 56వ ఓవర్ రెండో బంతి బౌల్ చేస్తుండగా చోటు చేసుకుంది.

ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ పట్టు సాధించింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 156 పరుగులు చేసి, 367 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో 476 పరుగుల భారీ స్కోర్ చేసిన బంగ్లాదేశ్.. ఆతర్వాత ఐర్లాండ్‌ను 265 పరుగులకే పరిమితం చేసి 211 పరుగుల కీలక ఆధిక్యం సాధించింది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి టెస్ట్ గెలిచిన బంగ్లాదేశ్ 1-0 ఆధిక్యంలో ఉంది. శు క్రవారం ఉదయం 10:08 గంటల సమయంలో ఢాకా నగరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై దీని తీవ్రత 5.5గా నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది.

## సోషల్ మీడియా ప్రభావానికి గురికావొద్దు

**- రిచా ఘోష్‌ను సానియా సూచన**



సోషల్ మీడియా ప్రభావానికి లోనుకాకుండా చూసుకోవాలని టీమిండియా మహిళల క్రికెట్ జట్టు సభ్యురాలు రిచా ఘోష్‌కు ఆరుసార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్‌గా నిలిచిన టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా సూచించారు. బెంగళూరులో జరిగిన టెక్ సమ్మిట్ 2025కి హాజరైన సానియా మాట్లాడుతూ రిచా ఘోష్ ఇప్పుడిప్పుడే జట్టులో రాణిస్తోంది..తనకి చాలా భవిష్యత్తు ఉంది.. ప్రస్తుతం యువత ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా వైపే ఎక్కువ మొగ్గు చూపుతోంది..ఎప్పుడైతే ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిందో అప్పటి నుంచి మా వ్యక్తిగత జీవితాల మీద ఫోకస్ పెరిగింది.. ఏదైనా మ్యాచ్ ఓడిపోతే.. ముందురోజు రాత్రి ఫ్రెండ్స్‌తో డిన్నర్‌కు వెళ్లడం వల్లే ఇలా జరిగిందంటూ లేనిపోని కథనాలు అల్లేవారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను ఇవన్నీ పెద్దగా పట్టించుకోను. నాకు ఇవి చాలా హాస్యాస్పదంగా అనిపించేవి. జీవితంలో ఒక్కసారి క్రికెట్ బ్యాట్, టెన్నిస్ రాకెట్, బాక్సింగ్ గ్లౌవ్స్ తమ చేత్తో తాకనివారు కూడా క్రీడాకారుల గురించి ఏ విధంగా ఆడాలో అలవోకగా చెప్పేస్తుంటే నవ్వొచ్చేది. నాకు వాళ్లను చూస్తే చిరాకు కంటే, జాలి కలిగేది. ఎందుకంటే.. వారి జీవితంలో ఆనందంగా లేని వారే, ఇలా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వారిపై బురద చల్లే ప్రయత్నం చేస్తారు. విమర్శలను మనసుకి తీసుకోవద్దు. ముఖ్యంగా సోషల్ మీడియా ప్రభావం మన మీద ఉండకుండా చూసుకోవాలని రిచాకు సానియా సూచించారు.

దీనిపై రిచా స్పందిస్తూ.. నిజాయతీగా చెప్పాలంటే.. మొదట్లో మహిళల క్రికెట్‌కు అంత ఆదరణ ఉండేది కాదు. అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో ఉండేవారు కాదు. కానీ ప్రస్తుతం పరిస్థితులు మారాయి. పొగిడేవారితో పాటు విమర్శించేవారూ పెరుగుతారు. అందుకే నేను పాజిటివ్ విషయాల పైనే దృష్టి పెట్టేందుకు ప్రయత్నిస్తానన్నారు.

# తొలిరోజే 19 వికెట్లు

**- యాషెస్ సిరీస్ మొదటి టెస్ట్**

**- ఇంగ్లాండ్ 172 ఆలౌట్, స్టార్క్‌కు 7 వికెట్లు**

**- ఆస్ట్రేలియా 123/9, స్టోక్స్‌కు 5 వికెట్లు**



యాషెస్ సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మధ్య శుక్రవారం ప్రారంభమైన తొలి టెస్ట్‌లో పూర్తిగా బౌలర్ల ఆధిపత్యం కనిపించింది. మొదటి రోజునే 19 వికెట్లు నేలకూలాయింటే పిచ్ ఎంతలా బౌలర్లకు సహకరించిందో అర్థం చేసుకోవచ్చు. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 172 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టు తొలి రోజు ఆట ముగిసే సమయానికి 39 ఓవర్లకు 9 వికెట్లు నష్టపోయి 123 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో నాథన్ లయన్ (3), బ్రెండన్ డొగ్గెట్ (0) ఉన్నారు. ఆసీస్ జట్టు ఇప్పటికీ 49 పరుగుల వెనకంజలో ఉంది.

బ్యాటింగ్ ప్రారంభించిన ఆసీస్ జట్టు కూడా అచ్చం ఇంగ్లాండ్ మాదిరిగానే సున్నా పరుగుల వద్దే మొదటి వికెట్ కోల్పోయింది. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో ఆసీస్ ఓపెనర్ జేక్ వెదర్లాండ్ డకౌట్‌గా వెనుదిరిగాడు. అనంతరం లబుషేన్ ను (9) కూడా ఆర్చరే పెవిలియన్‌కు పంపాడు. దీంతో 28 పరుగుల వద్ద ఆసీస్ రెండో వికెట్‌ను కోల్పోయింది. స్టీవ్ స్మిత్ (17), ఉస్మాన్ ఖవాజా (2), ట్రావిస్ హెడ్ (21), కామెరూన్ గ్రీన్ (24), మిచెల్ స్టార్క్ (12), అలెక్స్ క్యారీ (26), స్కాట్ బోలాండ్ (0), వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఇంగ్లాండ్ బౌలర్లలో కెప్టెన్ బెన్‌స్టోక్స్ 5 వికెట్లు తీయగా, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లో కూడా బ్యాటర్లు చేతులేత్తేశారు. ఆరంభంలోనే మిచెల్ స్టార్క్ (0.6) బౌలింగ్లో ఓపెనర్ జాక్ క్రాలీ.. ఉస్మాన్ ఖవాజాకు క్యాచ్ ఇచ్చి డకౌట్‌గా వెనుదిరిగాడు. తర్వాత బెన్ డకెట్ (21), జోరూట్ (0) వికెట్లను కూడా స్టార్క్ తీసుకున్నాడు. దీంతో 39 పరుగులకే ఇంగ్లాండ్ మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అనంతరం ఓలీపోప్ (46), హ్యారీ బ్రూక్ (52), జెమ్మీ స్మిత్ (33) ఇన్నింగ్సును చక్కదిద్దే ప్రయత్నం చేశారు. కానీ మిచెల్ స్టార్క్ విజృంభణతో ఇంగ్లాండ్ జట్టు 32.5 ఓవర్లలో 172 పరుగులకే ఆలౌటైంది. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 7, బ్రెండన్ డొగ్గెట్ 2, గ్రీన్ 1 వికెట్ తీసుకున్నారు.

## రొమాంటిక్ ప్రపోజల్



త్వరలో పెళ్లిపీటలు ఎక్కబోతున్న టీమిండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధానకు.. ప్రియుడు పలాశ్ ముచ్చల్ చేసిన రొమాంటిక్ ప్రపోజల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పలాశ్ దీన్ని తన ఇన్‌స్టాలో పోస్ట్ చేయగా దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. 'క్యూటెస్ట్ ప్రపోజల్' అంటూ కామెంట్లు చేస్తున్నారు. స్మృతి జీవితంలో ఈ ప్రపోజల్ ఓ మధుర జ్ఞాపకంగా నిలిచిపోంది.

ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా ఫైనల్లో సౌతాఫ్రికాను ఓడించి.. మహిళల వన్డే క్రికెట్లో తొలిసారి భారత్ జగజ్జేతగా నిలిచింది. నాలుగున్నర దశాబ్దాల కలను నెరవేరుస్తూ ట్రోఫీని ముద్దాడింది. ఈ విజయంలో ఓపెనర్‌గా, వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధాన తన వంతు పాత్ర పోషించింది. ఇంతటి ప్రత్యేకమైన ఈ మైదానంలోనే స్మృతికి పలాష్ అదిరిపోయే బహుమతి ఇచ్చాడు.

మహిళల వరల్డ్‌కప్ గెలిచిన అనంతరం స్మృతిని సర్‌ప్రైజ్ చేస్తూ ఒకరోజు ఆమె కళ్లకు గంతలు కట్టి అదే స్టేడియం మధ్యలోకి పలాశ్ తీసుకెళ్లాడు. తర్వాత ఆ గంతలు తీసేసి.. అతడు మోకాళ్లపై కూచొని ఆమెకు రింగ్ బహూకరిస్తూ ప్రపోజ్ చేసి ఆశ్చర్యానికి గురిచేశాడు. దీంతో భావోద్వేగానికి లోనైన స్మృతి.. ఆనందంగా ప్రియుడి ప్రపోజల్‌ను యాక్సెప్ట్ చేసింది. ఈ సన్నివేశం తర్వాత.. భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యులు జమీమా రోడ్రిగ్స్, రాధాయాదవ్, తదితరులు సహా పలాశ్ స్నేహితులూ వారి దగ్గరకు చేరి సంబరాలను రెట్టింపు చేశారు. ప్రముఖ గాయని అయిన పలాశ్ సోదరి పాలక్ ముచ్చల్ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. కాగా మహారాష్ట్రకు చెందిన 29 ఏళ్ల స్మృతి మంధాన క్రికెటర్‌గా సత్తా చాటుతుండగా.. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన 30 ఏళ్ల పలాష్ ముచ్చల్ బాలీవుడ్ లో సంగీత దర్శకుడిగా అదృష్టం పరీక్షించుకుంటున్నాడు. ఇరు కుటుంబాల సమ్మతితో స్మృతి- పలాష్ ఆదివారం (నవంబరు 23) పెళ్లి బంధంలో అడుగుపెట్టనున్నారు.

## మహారాష్ట్ర కెప్టెన్‌గా రుతురాజ్



త్వరలో ప్రారంభం కానున్న సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీ కోసం 16 మంది సభ్యుల మహారాష్ట్ర జట్టును శుక్రవారం ప్రకటించారు. ఈ జట్టుకు సారథిగా రుతురాజ్ గైక్వాడ్ ఎంపికయ్యాడు. ఇటీవలే ముంబై నుంచి వలస వచ్చిన పృథ్వీ షాకు ఈ జట్టులో చోటు దక్కింది. రుతురాజ్, షా ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఉంది.

ఈ టోర్నీ ఈ నెల 26 నుంచి ప్రారంభం కానుండగా, అదే రోజు మహారాష్ట్ర తమ తొలి మ్యాచ్‌లో జమ్మూ, కశ్మీర్‌తో తలపడనుంది. ఈ టోర్నీలో మహారాష్ట్ర ఎలైట్ గ్రూప్-బిలో ఉంది. ఈ గ్రూప్‌లో హైదరాబాద్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, చండీఘడ్, బీహార్, గోవా జట్లు ఉన్నాయి. గ్రూప్ దశలో మహారాష్ట్ర మొత్తం 7 మ్యాచ్‌లు ఆడనుంది.

# సిట్ ముందుకు నిధి, శ్రీముఖి





బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేయడంపై నమోదైన కేసు దర్యాప్తును సీఐడీ సిట్ వేగవంతం చేస్తోంది. ఈ క్రమంలోనే నటి నిధి అగర్వాల్, శ్రీముఖి, అమృతా చౌదరిలను అధికారులు నేడు విచారించారు. బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించి కుదుర్చుకున్న ఒప్పందం, పారితోషికం, ఎప్పటినుంచి ఎప్పటి వరకు ప్రచారం చేశారన్న వివరాలపై ఆరా తీసినట్టు సమాచారం. ఈ కేసులో భాగంగా ఇప్పటికే నటులు రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, యాంకర్, వైకాపా అధికార ప్రతినిధి శ్యామల, విష్ణుప్రియ తదితరులను సీఐడీ సిట్ విచారించింది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలపై కొన్ని నెలల కిత్రం కేసు నమోదైన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్ నిర్వాకాలపై దర్యాప్తు జరిపేందుకు ప్రభుత్వం సీఐడీ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది.

# చిన్న సినిమాకు బెంచ్‌మార్క్ ఈటీవీ విన్



చిన్న సినిమాలను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడంలో ఓటీటీ సంస్థ 'ఈటీవీ విన్' బెంచ్‌మార్క్ క్రియేట్ చేసిందని దర్శకుడు వేణు ఊడుగుల అన్నారు. నటులు, సాంకేతిక నిపుణులతోపాటు దర్శక, నిర్మాతలనూ టాలీవుడ్‌కు పరిచయం చేస్తోందని కొనియాడుతూ సంస్థకు థ్యాంక్స్ చెప్పారు. రాహుల్ మోపిదేవితో కలిసి ఆయన నిర్మించిన చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. 'ఈటీవీ విన్'లో రూపొందిన సినిమా.. నిర్మాతలు బన్నీ వాసు, వంశీ నందిపాటి ద్వారా థియేటర్లలో విడుదలైంది. ప్రేక్షకాదరణ పొందిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసేందుకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వేణు మాట్లాడారు. "చివరి 30 నిమిషాల సినిమా షాకింగ్‌గా ఉంటుందని ముందునుంచీ చెబుతున్నాం. అదో పబ్లిసిటీ స్టంట్ అని అనుకున్నారు. మేం ఓడిపోవడానికి సిద్ధపడినా దిగజారిపోవడానికి మాత్రం సిద్ధపడం. అలా మాట్లాడిన వారే సినిమా చూశాక అభిప్రాయం మార్చుకున్నారు. ఎమోషనల్‌గా ఉందని చెబుతున్నారు" అని అన్నారు. "సురేశ్ బొబ్బిలి అందించిన సంగీతం విన్నాక సినిమాని థియేటర్లలోనే విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ఈ విషయంలో బాపినీడు సర్ ఎంతో సపోర్ట్ చేశారు. సురేశ్, డీవోపీ వాజిద్, ఎడిటర్ నరేశ్ ఈ సినిమాకి మూల స్తంభాలు. దర్శకుడు సాయిలు తదుపరి సినిమా హీరో– హీరోయిన్ల వివరాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు" అని 'ఈటీవీ విన్' బిజినెస్ హెడ్ సాయి కృష్ణ పేర్కొన్నారు. "ఈ రోజు ఈ సినిమాతో అఖిల్, తేజస్విని, చైతన్య జొన్నలగడ్డ, సురేశ్ బొబ్బిలి అనే నలుగురు స్టార్లు పుట్టారు. ఊరోడు ఏం సినిమా తీస్తాడన్న మాటలు వినిపించాయి. అలాంటోడు సినిమా తీస్తే థియేటర్లు ఎలా దద్దరిల్లుతాయో 'రాజు వెడ్స్ రాంబాయి' చూపించింది" అని 'ఈటీవీ విన్' కంటెంట్ హెడ్ నితిన్ అన్నారు. ఈ సినిమా టికెట్ ధరలను తగ్గించిన సంగతి తెలిసిందే. సింగిల్ స్క్రీన్‌పై రూ.99, మల్టీప్లెక్స్‌ల్లో రూ.105గా టికెట్ రేట్లు ఉన్నాయి.

# ఏడాదిలో.. ఏడు సినిమాలు

మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేక ఇంట్రొడక్షన్ అవసరం లేదు. ఆమె సౌత్ ఇండియా సినిమాల్లో తన నటనతోపాటు అందంతో మంచి గుర్తింపును సాధించింది. భాషతో సంబంధం లేకుండా వరుస చిత్రాల్లో నటిస్తూ ఈ బ్యూటీ తనదైన ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. ఇక ఈ బ్యూటీకి మలయాళంతోపాటు టాలీవుడ్, తమిళ ఇండస్ట్రీల్లో కూడా సాలిడ్ ఫాలోయింగ్ ఉంది. అయితే, ఈ చిన్నది 2025లో ఓ రేర్ ఫీట్ సాధించి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ ఏడాదిలో ఏకంగా ఏడు సినిమాలను రిలీజ్ చేసిన ఘనత అనుపమ పరమేశ్వరన్ దక్కించుకుంది. ఈ ఏడాదిలో ఆమె డ్రాగన్, పరదా, కిష్కింధపురి, జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, ది పెట్ డిటెక్టివ్, బైసన్ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఆమె నటిస్తున్న మరో చిత్రం లాక్‌డౌన్.. డిసెంబర్ 5న రిలీజ్‌కు రెడీ అయింది. ఇలా ఒకే ఏడాదిలో ఏకంగా ఏడు సినిమాలను రిలీజ్ చేస్తున్న హీరోయిన్‌గా అనుపమ తనదైన రికార్డును క్రియేట్ చేసింది. మరి అనుపమ సెట్ చేస్తున్న ఈ రికార్డును ఎవరు బద్ధలు కొడతారో వేచి చూడాలి.



## వస్తాడు.. సుడిగాడు-2

అల్లరి నరేష్ హీరోగా సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం '12ఏ రైల్వే కాలనీ' ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉంది. నాని కాసరగడ్డ దర్శకత్వం వహించిన చిత్రంలో కమాక్షీ భాస్కర్ల హీరోయిన్. ఈ చిత్ర రిలీజ్ సందర్భంగా అల్లరి నరేష్ మీమర్స్‌తో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.



నరేష్ తన కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన 'సుడిగాడు' చిత్రానికి సీక్వెల్‌పై మాట్లాడారు. సుడిగాడు-2 ప్రస్తుతం రైటింగ్ స్టేజ్‌లో ఉందని.. మొదటి భాగంలో 100 సినిమాలను ప్యారడీ చేశామని.. ఈసారి దానికి డబుల్ ఉంటుందని తెలిపాడు. పాన్–ఇండియా సినిమాలపై స్పూఫ్స్ ఉంటాయని నరేష్ తెలిపారు. సుడిగాడు సీక్వెల్‌లో యానిమల్, పుష్ప-2 వంటి పాన్-ఇండియా చిత్రాలపై స్పూఫ్స్ జోడించాలని చూస్తున్నట్టు ఆయన తెలిపారు. స్క్రిప్ట్ ఇంకా డెవలప్ అవుతోంది కాబట్టి సమయం పడుతుందని.. సుడిగాడు-2 షూట్ 2027లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.

# మంచి జోష్‌లో 'రెబెల్ సాబ్'



ఫస్ట్ సింగిల్ విడుదల తేదీని ప్రకటించి.. ప్రభాస్ ఫ్యాన్స్‌కి 'ది రాజాసాబ్' టీం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభాస్ హీరోగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్'. భారీ అంచనాల మధ్య రానున్న మూవీ అప్డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈక్రమంలో తాజాగా నిర్మాణసంస్థ అప్డేట్‌ను పంచుకుంది. సినిమానుంచి మొదటి పాట 'రెబల్ సాబ్'ను నవంబర్ 23న విడుదల చేయనున్నట్టు వెల్లడిస్తూ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. తాజాగా విడుదలైన పోస్టర్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్‌లో కనిపించి ఆకట్టుకుంటున్నారు. విజువల్ ట్రీట్‌గా ఈ పాట ఉండనున్నట్టు తెలుస్తోంది. వచ్చే ఏడాది జనవరి 9న రాజాసాబ్ థియేటర్లలో సందడి చేయనున్నాడు.



# సరదాగా చేస్తే.. అలా హిట్టయ్యింది

ధనుష్ పాడిన 'వై దిస్ కొలవెరి' పాటకు విపరీతమైన క్రేజ్ వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికీ సోషల్ మీడియాలో ఈ పాట రీల్స్‌లో దర్శనమిస్తూనే ఉంది. తాజాగా ధనుష్ ఈ పాట గురించి మాట్లాడారు. సరదాగా చేసిన పాట.. సూపర్ హిట్ అయిందన్నారు. దుబాయ్ వాచ్ వీక్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ పాట గురించి మాట్లాడారు. 'సరదాగా ఒకరోజు చిన్న ట్యూన్ చేసి లిరిక్స్ పాడాం. తర్వాత దాని గురించి మర్చిపోయాం. కొన్ని నెలలకు వినాలనిపించింది. చాలా ఫన్నీగా ఉండటంతో దాన్ని సినిమాలో భాగం చేశాం. అది సూపర్ హిట్ అయింది. ఊహించనిస్థాయిలో ఆదరణ సొంతం చేసుకుంది. ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. ఆ పాటలో లిరిక్స్ తమిళ్, ఇంగ్లిష్ రెండు భాషలు కలిపి ఉంటాయి. అది వచ్చి ఇన్నేళ్లవుతున్నా ఇంకా నన్ను వెంటాడుతూనే ఉంది. దశాబ్దం గడిచినా ఆ పాటను మాత్రం ఆడియన్స్ మర్చిపోవడం లేదు" అంటూ ధనుష్ సరదాగా చెప్పారు. ధనుష్ –శ్రుతిహాసన్ నటించిన ప్రేమకథా చిత్రం '3'. ఐశ్వర్య రజనీకాంత్ దర్శకురాలు. 2012లో విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. ముఖ్యంగా ఇందులోని 'వై దిస్ కొలవెరి' పాటతో ఈ సినిమా పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగింది. సీడీల రూపంలో కాకుండా ఆన్‌లైన్‌లో విడుదలైన ఈ పాట సంచలనం సృష్టించింది. ఇప్పటివరకూ యూట్యూబ్‌లో ఏకంగా 560 మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

# పల్లె పిల్లగా కనిపిస్తా

"అభిమానం అనేది చాలా గొప్ప ఎమోషన్. ఎలాంటి బంధం లేకుండా పరిచయం లేని వ్యక్తిని ప్రేక్షకులు అంతలా ఎలా అభిమానిస్తారనిపించేది 'ఆంధ్ర కింగ్ తాలూకా' కథ విన్నాక ఆ ప్రశ్నకు సమాధానం దొరికింది" అంది నటి భాగ్యశ్రీ బోర్సే. ఆమె.. రామ్ పోతినేని జంటగా నటించిన సినిమాని పి మహేశ్ బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఈ చిత్రం ఈనెల 27న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే భాగ్యశ్రీ గురువారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ "నేను ఉత్తరాదినుంచి తెలుగులోకి వచ్చినప్పుడు ఇక్కడి ప్రేక్షకులు ఒక స్టార్‌ని ఇంత గొప్పగా ఎలా ఆరాధిస్తారో.. ప్రేమిస్తారో ప్రత్యక్షంగా చూశాను. ఈ కథలో అలాంటి అంశం ఉంది. అలాగే ఓ స్వచ్ఛమైన ప్రేమకథతో అది ముడిపడి ఉంది. ఈ చిత్రంలో నేను మహాలక్ష్మి అనే పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తాను. కాలేజీ చదివే తను రామ్ పోషించిన సాగర్ పాత్రతో ప్రేమలో పడుతుంది. దీనికన్నా ఈ ప్రేమకథ గురించి ఎక్కువ చెప్పలేను. నాకోసం ఎలాంటి కథలు, పాత్రలు రాసిపెట్టి ఉన్నాయో నాకు తెలియదు. వచ్చిన ప్రతి పాత్రకు వందశాతం న్యాయం చేస్తూ విలక్షణ నటిగా పేరు తెచ్చుకోవాలని ఉంది. అనుష్క చేసిన 'అరుంధతి' లాంటి పాత్రలు చేయాలని ఉంది. నన్ను అందరూ తమ తెలుగమ్మాయిగా అభిమానిస్తున్నారు. ఇలాంటి అభిమానం, గౌరవం, ప్రేమ మరింత పొందాలని కోరుకుంటున్నా" అని చెప్పింది.

